నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 3, మార్చి, 2024




# నేటి నుంచి పల్స్ పోలియో

**0-5 సంవత్సరాలు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి : కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం, (సూర్యబ్యూరో): నేటి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో పల్స్ పోలియో కు సంబంధించి పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.

2లో..




- డిసిఓ కార్యాలయానికి చేరిన సొసైటీ పంచాయతీ...!
- న్యాయం చేయండంటూ వేడుకుంటున్న సొసైటీ సిబ్బంది
- అన్యాయం చేసి ఆడుకుంటున్నారంటూ ఆవేదన

# మీరైనా న్యాయం చేయండి



కల్లూరు మార్చి 02(సూర్య న్యూస్) : సొసైటీలో అక్రమాలు జరుగుతున్నాయని, అక్రమ పద్ధతిలో సొసైటీ చైర్మన్, సీఈఓ నియమకాలు జరిగాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్లూరు సొసైటీలో మరో కుంభకోణం వెలుగు చూసింది. తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తారని ఆశతో సరైన జీతభత్యాలు లేకపోయిన పని చేశామని, కష్టపడి పని చేసి కుటుంబ పోషణకు ఉపయోగపడతాయని ఆశపడ్డ ధాన్యం కొనుగోలు కమిషన్లు గత ఐదు ఆరు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని తాత్కాలిక ఉద్యోగులుగా పనిచేస్తున్న తోట ప్రవీణ్, నల్లగట్ల రాజేష్ కుమార్ ఖమ్మం సహకార సంఘం జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కల్లూరులో

వివరాలు 2లో..

# ఒకేసారి రెండు పెద్దాపరేషన్లు



- లాప్రోస్కోపీ పద్ధతి ద్వారా గాల్ బ్లాడర్లో రాళ్లు మరియు గర్భసంచిని తొలగించిన కె.వి.ఆర్ హాస్పిటల్ వైద్య బృందం
- కె.వి.ఆర్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డా. కోటా రాంబాబు

మధిర :సూర్య (మేజర్ న్యూస్) : కె.వి.ఆర్ హాస్పిటల్ నందు లాపరోస్కోపి విధానం ద్వారా మూడు గంటల పాటు శ్రమించి రెండు పెద్ద ఆపరేషన్లు ఒకేసారి నిర్వహించారని కెవిఆర్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ కోటా రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

వివరాలు 2లో..

## మార్కెట్ యార్డ్

# పునర్నిర్మాణం

### ఉన్నతాధికారులతో చర్చించిన మంత్రి తుమ్మల



ఖమ్మం,(సూర్య బ్యూరో): శనివారం సచివాలయం, హైదరాబాద్ లో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డ్ పునఃనిర్మించుటకు (మోడ్రనైజెషన్) కొరకు మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీబాయి, ఇతర అధికారులతో చర్చించడం జరిగినది. ఇట్టి విషయంలో ఖమ్మం మార్కెట్ యార్డ్ కి ప్రస్తుతం వస్తున్న మిర్చి బస్తాల రాబడి, కల్పించబడిన సదుపాయాలు, భవిష్యత్తులో రోజు వారీ గరిష్టం వచ్చే మిర్చి బస్తాల అంచనా, కల్పించాల్సిన సదుపాయాలు, ఆధునీకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ సంచాలకులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పై విషయాలను తెలియజేస్తూ

2లో..

# గృహజ్యోతితో లబ్ధి పొందండి

- రేషన్ ,ఆదార్ కార్డ్ ఉంటే లబ్ధీ చేకూరుతుంది
- ధరఖాస్తు చేయని వారు మున్సిపల్, రెవిన్యూ కార్యాలయాల్లో ధరఖాస్తు చేసుకోండి
- గృహజ్యోతితో నియోజకవర్గ వ్యాప్తంగా 51,259 మంది లబ్ధిదారులు
- ఎం.ఎల్.ఏ డా.మట్టా





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారెంటీల్లో ఒకటైన గృహజ్యోతి పథకాన్ని శనివారం ప్రారంభించారు ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయిదయానంద్ విజయ్ కుమార్.స్థానిక క్యాంప్ కార్యాలయంలో గృహ జ్యోతి లబ్ధిదారుల ఎంపిక లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ మహిళలు విద్యుత్ ను పొదుపుగా వాడి లబ్ధి పొందాలన్నారు.

2లో..

## పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కొరకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ వి. సుబ్బారావు

2



# మీరైనా న్యాయం చేయండి

మొదటి పేజీ తరువాయి



శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో కల్లూరు సొసైటీలో జరిగిన అక్రమాలపై నిగ్గు తేల్చాల్సిన నిజాలు చాలా ఉన్నాయని సొసైటీ చైర్మన్ ఎన్నిక, సీఈఓ ఎన్నిక అంతా అక్రమ పద్ధతిలో జరిగిందని సాక్షాత్తు సొసైటీ డైరెక్టర్ కిష్టంశెట్టి నరసింహారావు ఫిర్యాదు చేస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారని వాటిపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు.అదే సొసైటీలో పనిచేస్తున్న మమ్మల్ని ప్రణాళిక ప్రకారం ఆ నిజాలు ఎక్కడ బయటపడతాయని స్వచ్ఛందంగా తప్పుకునేలా మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేశారని ఆవేదన వ్యక్తపరిచారు.2018 నుండి నల్లగట్ల రాజేష్ కుమార్ అను నేను సొసైటీలో పని చేస్తున్నానని, 2019 నుండి కంప్యూటర్ ఆపరేటర్ గా తోట ప్రవీణ్ పని చేస్తున్నానని తెలిపారు. 2019 జీవో 44 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులుగా అర్హత కలిగిన మమ్మల్ని సొసైటీ చైర్మన్ బోబొలు లక్ష్మణరావు, సీఈఓ బీరవల్లి శ్రీనివాసరావు తీవ్రమైన అన్యాయం చేశారంటూ జిల్లా సహకార శాఖ అధికారి కి పిర్యాదు చేసామని తెలిపారు.సొసైటీని గుప్పెట్లో పెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మమ్మల్ని అడిగే నాధుడే లేడంటూ ఎవరెన్ని కహానీలు చెప్పిన మమ్మలన్ని ఏమీ చేయలేరంటూ ప్రగల్బాలు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఎల్ ఎస్ సి ఎస్ 2018 నుండి 2024 వరకు సొసైటీ సిబ్బంది గా విధులు నిర్వహిస్తున్న 2020లో నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత ఏడు సీజన్ల ధాన్యం కొనుగోలు కమిషన్లు రావాల్సి ఉండగా నేటి వరకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు.కమిషన్ గురించి పలుమార్లు సంబంధిత చైర్మన్ లక్ష్మణరావు, సీఈవో బీరవల్లి శ్రీనివాసరావును గత ఏడు సీజన్ల ధాన్యం కొనుగోలు కమిషన్ ఇవ్వమని అడుగగా కమిషన్ ఇవ్వకపోగా అడిగితే బెదిరింపులకు పాల్పడ్డారని, కమిషన్ అడిగిన రోజు నుండి మమ్ములను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేశారని, ఆ ఒత్తుడులకు తట్టుకోలేక విధుల నుండి వైదొలిగామని తెలిపారు.సబ్ స్టాప్ గా ఉన్న వ్యక్తికి స్టాప్ అసిస్టెంట్ గా ఉన్న వ్యక్తిని కాదని సీఈఓ గా అధికారం ఇవ్వడం వల్లనే అన్ని నిజాలు తెలిసిన మమ్మల్ని బెదిరిస్తున్నారని ఆరోపించారు.సంఘము నందు పలు అవకతవకలకు పాల్పడుతూ అక్రమాలు చేయుచున్నారని వాటిపై విచారణ చేపట్టాలని కోరుతున్నట్లు తెలిపారు. సొసైటీ డైరెక్టర్ కిష్టంశెట్టి నరసింహారావు ఆర్ సి ఎస్ హైదరాబాద్, డి సి ఓ ఖమ్మం కి పలుమార్లు ఫిర్యాదు చేసారని వాటితోపాటు అన్యాయంపై తగు విచారణ జరిపి మా కష్టానికి మాకు రావాల్సిన ధాన్యం కొనుగోలు కమిషన్ ఇప్పించి, న్యాయం చేయాలని ప్రాదేయపడినట్లు డి సి ఓ కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నామని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సొసైటీ పై జరిగిన అక్రమాలపై దృష్టి సారించి నిజాలు నిగ్గు తేల్చి బాధితులకు న్యాయం చేయాలని కల్లూరు మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## మార్కెట్ యార్డ్ పునర్నిర్మాణం



మొదటి పేజీ తరువాయి

అంచనా వ్యయ%శీ% గురించి కూల%శీ%కుశంగా వివరించడం జరిగినది. ప్రస్తుతము ప్రతి రోజు దాదాపుగా 70 నుంచి 80 వేల బస్తాల మిర్చి రాబడి మార్కెట్ యార్డ్ కి అమ్మకానికి వస్తుంది. జాతీయంగా, అంతర్జాతీయంగా వివిధ రకాలుగా మిర్చి వాడకం పెరగనున్నడం చేత భవిష్యత్తు కాలంలో మిర్చి పంట విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. దాదాపు 2 లక్షల బస్తాలు వరకు కూడా కొనుగోలు అమ్మకాలు సజావుగా ఎటువంటి ఆటంకం లేకుండ వసతులు కల్పించే విధంగా మార్కెట్ ని ఆధునీకరించాలని తెలియజేయడం జరిగింది. అన్నీ విషయాలు చర్చించిన పిదప ప్రస్తుతం ఉన్న మార్కెట్ యార్డ్ ని పూర్తి స్థాయిలో ఆధునిక హంగులతో రైతులు, వ్యాపారస్తులు, ఎగుమతిదారులు, ఇతర మార్కెట్ వినియోగదారుల అవసరాలు తీర్చే విధంగా 16.80 ఎకరాల విస్తీర్ణంతో పునః నిర్మించడానికి నిర్ణయించడం జరిగినది. ఇట్టి పునః నిర్మాణానికి దాదాపు రూపాయలు 102.00 కోట్లు ఖర్చు కాగలదని ఇంజనీరింగ్ విభాగం ప్రాధమికంగా అంచనా వేయడం జరిగింది. ఇట్టి పనిని ప్రస్తుత మిర్చి మార్కెటింగ్ సీజన్ ముగిసేలోపే అనగా మే మొదటి వారంలోగా డిజైన్ లు తయారుచేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పని మొదలు పెట్టాల్సిందిగా మంత్రి, అధికారులను ఆదేశించారు. మార్కెట్ కమిటీ ఆర్థిక స్థితిగతులను పరిగణలోనికి తీసుకొని పునఃనిర్మాణ పనులు అన్నీ ఒకేసారి కాకుండా దశల వారీగా పనులు పూర్తి చేయుటకు కాలపరిధితో కూడిన రోడ్ మ్యాప్ వేసుకోవాల్సిందిగా మంత్రి సూచించారు.

## గృహజ్యోతితో లబ్ది పొందండి



గృహ జ్యోతి పథకం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా 51,259 కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని,సత్తుపల్లి మండలంలో 11,999. వేంసూరు మండలంలో 7808. పెనుబల్లిలో 14,151. తల్లాడలో 14,381. కల్లూరులో 17, 469 కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. రేషన్, ఆధార్ కార్డు ఉంటే గృహ జ్యోతి లబ్ధిచేకూరుతుందని సూచించారు.200 యూనిట్లు లోపు విద్యుత్తును వినియోగించుకోవాలని, 200 యూనిట్లు పైబడిన విద్యుత్ వినియోగదారులు తప్పక బిల్లు చెల్లించాలని పేర్కొన్నారు. ప్రజా పాలనలో ధరఖాస్తులు ఇవ్వని వారు స్థానిక మున్సిపాలిటీ, ఎం.పి.డి.ఓ కార్యాలయాల్లో ఆన్లైన్ రిజిస్టర్ చేయటం ద్వారా గృహ జ్యోతి పథకం పొందవచ్చున్నారు. అద్దె ఇళ్లల్లో ఉండే వినియోగ దారులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

### ప్రతి హామీని అమలు చేస్తాం

ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని అమలుచేస్తామని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూస్తూ, విద్యుత్ ప్రమాదాలను నివారించాలని, నియోజకవర్గ ప్రజలకు నిత్యం విద్యుత్ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం లబ్దీదారులకు జీరో బిల్లును ఎం.ఎల్.ఏ అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్,మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణీ,వార్డు కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, నాగుల్ మీరా,పద్మజ్యోతి,బీసీ సంక్షేమ సంఘం నాయకులు నారాయణవరపు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు,సొసైటీ వైస్ చైర్మన్ గాదే చెన్నారావు, ఎండి. కమల్ పాషా,విరివాడ అజయ్, వినుకొండ కృష్ణ,పింగళి సామ్యూల్, విద్యుత్ శాఖ ఏడీఏ ప్రసాద్, ఏ.ఈ శరత్, విద్యుత్ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పల్స్ పోలియో

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు ఖచ్చితంగా వేయించాలని అన్నారు. నేడు (మార్చి 3, ఆదివారం) జిల్లా వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. 4, 5 తేదీల్లో కూడా మాపప్ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 1,30,747 మంది ఐదేళ్లలోపు పిల్లలను గుర్తించినట్లు, వారందరికీ చుక్కలు వేసేందుకు ఏర్పాటు చేశామన్నారు. 950 పోలియో బూత్‌లు, రైల్వే, బస్ స్టేషన్ల వద్ద 30 బూత్‌లు ఏర్పాటు చేశామని అన్నారు. 30 మొబైల్ బృందాలు, 3800 మంది సిబ్బంది, 95 మంది సూపర్‌వైజర్లలతో పల్స్ పోలియోకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన అన్నారు. వంద శాతం 0-5 పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు అందేలా పక్కా కార్యాచరణ చేసినట్లు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. సుబ్బారావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా. ప్రమీల, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, డెమోలు కాశీనాథ్, సాంబశివరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయంచే జారిచేయనైనది.

## ఒకేసారి రెండు పెద్దాపరేషన్లు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా డా. రాంబాబు మాట్లాడుతూ వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న ఒక స్త్రీ హాస్పటల్లో అడ్మిట్ అయిందని. ఆమెకు డయాగ్నొసిస్ నిర్వహించి ఆమె కడుపులో గాల్ బ్లాడర్ లో రాళ్లు ఉన్నట్లు గర్భసంచిలో కొన్ని కంతులు గడ్డలు ఉన్నట్లు గ్రహించామన్నరు. లాపరోస్కోపి విధానం అనగా శరీరం మీద కోత లేకుండా ఒక కుట్టు పడే అంత చిన్న రంధ్రాల ద్వారా ఆపరేషన్ చేయడంజరిగిందన్నారు. పెద్ద పట్టణాలకే పరిమితమైన ఈ విధానం ద్వారా మూడు గంటల పాటు శ్రమించి గాల్ బ్లాడర్ లో రాళ్లు మరియు గడ్డలతో వున్న గర్భసంచి తొలగించినట్లు తెలిపారు.ఈ ఆపరేషన్ కోత ద్వారా చేయాలి అంటే చాతి భాగం నుంచి పొట్ట క్రింద భాగం వరకు పెద్దగా కట్ చేయవలసి వచ్చేది అలాంటిది కేవలం చిన్న చిన్న రంధ్రాల ద్వారా ఆపరేషన్ చేయడం వలన పైకి అసలు ఆపరేషన్ జరిగిందా లేదా అనేది కూడా కనిపించదని ఆయన తెలిపారు. క్లిష్టతరమైన ఆపరేషన్ను విజయవంతం చేసి రోగి ప్రాణాలను కాపాడిన డా. కోటా రాంబాబుకు రోగితాలుకు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రోగి బంధువులు మాట్లాడుతూ ఎక్కడో దూర ప్రాంతాలకు వెళ్లి లాప్రోస్కోపీ ద్వారా ఆపరేషన్ చేయించుకునే కంటే దగ్గరలో అన్నిటికీ అందుబాటులో ఉన్న కెవిఆర్ హాస్పిటల్ ఈ అవకాశం వున్నట్లు వారు తెలిపారు.ద

## పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కొరకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ వి. సుబ్బారావు

**ఖమ్మం (సూర్య బ్యూరో):** జిల్లా లో పల్స్ పోలియో ఇమ్యూనైసేషన్ కార్యక్రమం జరుపుటకు తగిన ప్రణాళికలను తయారుచేసి అమలుపరుస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ వి. సుబ్బారావు తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గల అన్ని గ్రామాలను కలిపి ప్రణాళిక రూపొందించి తద్వారా జిల్లా ప్రణాళిక ను తయారు చేసి అమలు చేసి (0-5) సంవత్సరాల పిల్లలందరికి పోలియో చుక్కలు అందిస్తామని చెప్పారు. ప్రతి గ్రామంలో బూత్ ఏర్పాటు చేసి పిల్లలు మిస్ కాకుండా 100% పోలియో చుక్కలు వేస్తామని అన్నారుఈ కార్యక్రమం కొరకు జిల్లా లో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల ( విద్య, ఐ సీ డి ఎస్ పంచాయతీరాజ్, వెలుగు రెవిన్యూ అన్ని సంక్షేమ శాఖలు, ఐ ఎం ఏ మరియు ఎన్ సీ సీ, లయన్స్, రోటరీ, రెడ్ క్రాస్ శాఖల) సహకారంతో కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని అయన అన్నారు. తేది 3/3/2024 న బూత్ యాక్టివిటీ,4/3/2024మరియు 5/3/2024 న గృహ సందర్శన కార్యక్రమం ద్వారా పిల్లలు అందరికి పోలియో చుక్కలు అందించనున్నట్లు తెలిపారు అలాగే జిల్లాలో (0-5) సంవత్సరాల పిల్లలు 1,30,747 మంది ఉన్నారని, గృహాలు 4,28,544 ఉన్నాయని, వీరి కోసం 950 పోలియో బూత్ లు, మొబైల్ టీమ్స్ 30, ట్రాన్సిస్ట్ పాయింట్స్ 30 ఏర్పాటు చేశామని,వీటిలో తగిన సిబ్బంది ని నియమి%శీ%చామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించుటకు 95 రూట్ సూపెర్వైసర్స్ ను ఏర్పాటు చేసి బూత్ యాక్టివిటీ మరియు గృహ సందర్శన ద్వారా పిల్లలందరికి వేసే విదంగా తగు సూచనలను ఇచ్చామని చెప్పారు. అలాగే వాక్సిన్ ను,వాక్సిన్ కారియరు, కోల్డ్ బాక్స్,ఐ ఈ సీ మెటీరియల్, మార్కర్ పెన్స్, మరియు టాలీ షీట్స్, రిపోర్టింగ్ ఫార్మెట్స్ మొదలయిన వస్తువులన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించి, కార్యక్రమాన్ని అమలు చేయటానికి సిద్దంగా ఉన్నామని చెప్పారు. పిల్లలకు పోలియో చుక్కలు అందించటానికి సమాజంలో ప్రతి ఒక్కరు, ముఖ్యంగా తల్లి తండ్రులు, వివిధ రాజకీయ నాయకులు, యూత్ సభ్యులు, మహిళ ప్రతినిధులు మరియు వివిధ ప్రభుత్వ శాఖలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి అంగవైకల్యం లేని భావి భారత్ పౌరులు ను తయారు చేసి ఖమ్మం జిల్లా ను ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలని ఆయన కోరారు. ఈరోజు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుంచి జిల్లా ఆసుపత్రి వరకు భారీ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వి సుబ్బారావు గారు జండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వివిధ ట్రైనింగ్ స్కూల్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు అలాగే కళాకారుల బృందం డిపిఆర్ఓ గారి ఆధ్వర్యంలో పాటలు పాడుతూ, నృత్యాలు వేస్తూ పోలియో కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం ఆ భారీ ర్యాలీ స్థానిక ప్రభుత్వాసుపత్రి చేరుకున్న వెంటనే అక్కడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని అందరూ 0-5 సం. ల పిల్లల్ని మిస్ కాకుండా అందరికీ పోలియో చుక్కలు వేసే విధంగా కృషి చేయాలని అలాగే కేటాయించిన సిబ్బంది అందరూ విధుల్లో పాల్గొని వారందరూ ప్రతి 0-5 సం. ల పిల్లలందరికీ రెండు చుక్కలు వేసే విధంగా చూడాలని ఖమ్మం జిల్లా ను అంగవైకల్యాం లేని జిల్లాగా మార్చి భావి భారత పౌరులను తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ అధికారి డాక్టర్ ప్రమీల,ఐ.ఎం. ఎ. ప్రెసిడెంట్ డా. నారాయణ రావు, డెమో కాశీనాథ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదరణ సేవా ఫౌండేషన్‌కు వీల్ చైర్ మరియు వాకర్,బెడ్ వితరణ



**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :**స్థానిక సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్డు లో ఉన్న "ఆదరణ సేవ ఫౌండేషన్" వృద్ధుల ఆశ్రమానికి స్వర్గీయ ఆదర్శ ఉపాధ్యాయుడు, ప్రముఖ క్రీడాకారుడు, మధిర పూర్వ విద్యార్థి, కొంకా నారాయణ జ్ఞాపకార్థం వారి సతీమణి సుమతి ,కుమారుడు రమేష్ మరియు కుటుంబ సభ్యులు హాస్పిటల్ బెడ్, వీల్ చైర్,వాకర్ లను, ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకురాలు నిస్సి హరిణి మాట్లాడుతూ ఆదరణ ఫౌండేషన్ కు హాస్పిటల్ బెడ్, వీల్ చైర్, వాకర్ అందజేసిన సుమతి కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్ష, జాయింట్ సెక్రెటరీలు మాధవరపు నాగేశ్వరరావు, యర్రపల్లి పద్మావతి, వాసిరెడ్డి రాజి మరియు దాత కొంకా సుమతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు





ప్రజా సేవకు అంకితమైన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు సమాజానికి ఆదర్శప్రాయుడని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ (గ్రౌండ్స్) లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన పోలీస్ కమిషనర్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగి రాజకీయ నాయకుడై పదవికే వన్నె తెచ్చిన, ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన మహా మేధావి అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెదరని ముద్ర వేసుకున్నారని అన్నారు. సమాజ సేవలో భాగంగా నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు కదిలిన శ్రీపాదరావును 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేయడం విషాదకరమైన ఘటన అని అన్నారు. కార్యక్రమంలో అడిషన్ డీసీపీ గణేష్, ఏస్పీ ఏసీపీ ప్రసన్న కుమార్, ఏఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ ఐలు శ్రీశైలం, తిరుపతి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

# గొంతెండుతుంది... పట్టించుకోండి సారూ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని అప్పలనరసింహాపురం లో గొంతెండుతున్నా....అధికార యంత్రాంగం పట్టించుకోకపోవటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న 20 చేతి పంపులు మరమ్మతులకు నోచుకోక పోవటంతో ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే పరిస్థితి కొనసాగితే గ్రామంలో తాగునీటి కోసం కొట్లాట జరగటం తప్పదని హెచ్చరించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే కలెక్టర్ కార్యాలయం వద్ద గ్రామం మొత్తం వెళ్లి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మా గోడు ను అర్థం చేసుకోవాలని గ్రామానికి



చెందిన శీలం అప్పారావు. బీ.ప్రసాద్ లు కోరారు.

# జె.ఎన్.టి.యు. స్పార్క్ లో యస్.బి.ఐ.టి. విద్యార్థుల ప్రభంజనం




**ఖమ్మం సూర్య ప్రతినిధి :** వినూత్న ఆలోచనలకు ఆహ్వానం పలుకుతూ జె.ఎన్.టి.యు. విశ్వ విద్యాలయయం స్పార్క్ పేరుతో రాష్ట్రంలోని అనుబంధ కళాశాల విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరగా, స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాల అగ్రగామిగా నిలిచిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా రాష్ట్రం నుండి 63 దరఖాస్తులు ఎంపిక అవ్వగా కేవలం యస్.బి.ఐ.టి. నుండి 8 ఎంపిక అయి రాష్ట్రం లోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణం అని వారు తెలిపారు. ఇన్నోవేషన్ మరియు ఇన్క్యు బేషన్ సెల్ ఆరంభించిన కొద్ది రోజులలోనే ఈ ఘనత సాధించడం హర్షించ దగ్గ విషయం అని వారు అభిప్రాయ పడ్డారు. జె.ఎన్.టి.యు. టి.బి.ఐ. మరియు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం సంయుక్తంగా నిర్వహించిన స్పార్క్ 1.0 తమ విద్యార్థులు ప్రతిభను కనపరచడం గర్వించ దగ్గ విషయంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ఆధునిక సమాజంలో నూతన ఆలోచనల ద్వారానే పురోగాభివృద్ధి చెందుతామని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మనుషుల ఆలోచనలు కూడా మారాలని వారు అభిప్రాయపడ్డారు. నూతన ఒరవడిని అంచనా వేస్తూ విద్యార్థుల ఆలోచనా విధానాన్ని ఒక కార్యరూపాన్ని అందించే ఆలోచనతో జె.ఎన్.టి.యు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన స్టార్టో 8 క్రొత్త ఆలోచనలతో తమ కళాశాల రాష్ట్రంలో అగ్రగామిగా నిలవడం తమపై మరింత భాధ్యతను నిలిపాయని కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్కుమార్ అభిప్రాయపడ్డారు. "ఆటోమేటెడ్ మెంటల్ హెల్త్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్", "హుమిడిటీ బేస్ డ్ రైస్ గ్రైన్ కలర్ డిటెక్షన్ ప్రాడక్ట్", "క్రాప్ అండ్ సాయిల్ మేనేజ్మెంట్ ఫర్ యీల్డ్ ప్రిడిక్షన్" వంటి మరిన్ని సమాజ అభివృద్ధికి దోహద పడే వినూత్న ఆలోచనలు తమ విద్యార్థుల మదిలో నుండి రావడం హర్షనీయమని అభిప్రాయ పడ్డారు. గత వారంలోనే తెలంగాణా టాస్క్ సి.ఈ. ఓ. శ్రీకాంత్ సిన్హ ద్వారా ఆరంభించిన ఇన్నోవేషన్ మరియు ఇన్క్యుబేషన్ సెల్ అతి తక్కువ సమయంలోనే రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం పట్ల ఆ విభాగపు ఇన్చార్జ్ డా॥ యస్. శ్రీనివాసరావు, డా॥ స్ఫూర్తి, డా॥ మెర్లిన్ లిండా మరియు డా॥ సుధీర్ రెడ్డి లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా౹౹ కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా॥ జె. రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ పేద విద్యార్థినికి లాప్టాప్ అందజేత



**వైరాసూర్యమేజర్ న్యూస్:** ఆర్థికంగా ఇబ్బంది పడుతూ నిరుద్యోగిగా ఉంటూ ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థినికి లాప్టాప్ అందజేయడం చాలా సంతోషమని వైస్ డిస్టిక్ గవర్నర్ 2 నంబూరు మధుసూదన్ రావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన నంబూరు శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తాటిపూడి కి చెందిన నువ్వుల భువనేశ్వరి ఎంబీఏ పూర్తి చేసుకుని ఉద్యోగం కోసం వివిధ రకాల ఆన్లైన్ శిక్షణలో భాగంగా లాప్టాప్ అవసరమై లయన్స్ క్లబ్ వైరా వారిని సంప్రదించగా లాప్టాప్ ను నంబూరు శ్రీనివాసరావు దాతృత్వంతో అందజేస్తు ఆయన మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, రీజన్ చైర్పర్సన్ లగడపాటి ప్రభాకర్, సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, గజ్జల కృష్ణమూర్తి, నంబూరు రామారావు, నంబూరు శ్రీనివాసరావు ,కొమిరిశెట్టి శ్రీధర్, తాడికొండ రాము చెరుకూరి శ్రీనివాసరావు శీలం పిచ్చిరెడ్డి, నంబూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# "పోడియం"అందించిన పూర్వవిద్యార్థులు

**వైరాసూర్యమేజర్ న్యూస్:** చదువునభ్యసించిన పాఠశాలను మరచిపోకుండా, ఆ పాఠశాలలో ఏమేమి అవసరాలు ఉన్నాయో తెలుసుకొని, పాఠశాల భౌతిక అవసరాలు తీర్చడం పూర్వ విద్యార్థుల పరిణితికి నిదర్శనం అని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. మాధవరావు ఈ రోజు పాఠశాలలో జరిగిన పోడియం బహుకరణ కార్యక్రమంలో పేర్కొన్నారు.

పోడియం బహుకరణతో పాటు, పదవ తరగతి విద్యార్థులకు రూ 16వేల స్టడీ మెటీరియల్ ను 1983 లో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, దొడ్డా వరప్రసాదరావు, చంద్రశేఖర్, మాధవరావు, పద్మావతి, షఫీ, భాస్కరరావు ఈ కార్యక్రమానికి సహాయసహకారాలు అందించిన సి హెచ్ శ్రీనివాసరావు, బదరీ




నారాయణ, మిట్టపల్లి భాస్కరరావు లు మరియు ఆ బ్యాచ్ మిగిలిన విద్యార్థినివిద్యార్థులకు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి అమ్మేవాళ్లను,కొనే వాళ్ళను పట్టుకున్న పోలీసులు

### విలేకరుల సమావేశంలో సీపీ సునీల్ దత్





**ఖమ్మం సూర్య బ్యూరో :** ఖమ్మం నగరంలోని చెరుకూరి మామిడి తోట అల్లిపురం రోడ్డులో శనివారం గంజాయి అమ్మే ముగ్గురితో పాటు కొనుగోలు చేసే వారిని ఖానాపురం హావేలి పోలీసులు పట్టుకున్నట్లు సీపీ సునీల్ దత్ తెలిపారు. వీరి వద్ద నుంచి 4 కేజీల గంజాయి పోట్లలను పట్టుకున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైజాగ్ రూరల్,నర్సీపట్నం నుంచి గంజాయి తెచ్చి ఖమ్మం నగరంలో కొంతమంది యువకులకు అమ్మకం జరుపుతున్న వెస్ట్ గోదావరి రాజమండ్రి కి చెందిన మణికుమార్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట అనంతరం కు చెందిన మాలోతు లోకేష్,ఖమ్మం సిటీ ఇందిరానగర్ కు చెందిన షేక్.అహ్మద్ లను ఖానాపురం హావేలి పోలీసులు పట్టుకున్నట్లు సీపీ సునీల్ దత్ తెలిపారు.శనివారం ఖమ్మం టౌన్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీపీ మాట్లాడారు.టౌన్ ఏసీపీ ఎస్.వి. రమణమూర్తి ఆదేశానుసారం ఖానాపురం హావేలి పీఎస్ సీఐ భానుప్రకాష్ సారథ్యంలో సర్వేలైన్స్ టీం తో వల పన్ని గంజాయి బ్యాచ్ ను పట్టుకున్నట్లు చెప్పారు.గంజాయి అమ్మేవారిని విచారించగా కొనుగోలు చేసే 20 మందిని వివరాలు నిందితులు చెప్పినట్లు సీపీ తెలిపారు.వారిలో 13 మంది పరారీలో ఉన్నట్లు చెప్పారు.10 మందిని అదుపులోకి తీసుకున్నట్లు సీపీ వెల్లడించారు.కొనుగోలు చేసే యువత కు నోటీసులు ఇచ్చి, బైండోవర్ చేస్తామని అన్నారు.మొత్తం గంజాయి కొనుగోలు చేసే వినియోగరుల లిస్ట్ తయారు చేసినట్లు సీపీ చెప్పారు.మరో 100 మంది గంజాయిని చిన్న పోట్లలో అమ్మేవారిగా గుర్తించినట్లు తెలిపారు.గంజాయి సెల్లర్ లను కట్టడి చేస్తే గంజాయిని నియత్రించ వచ్చని సూచన చేశారు.నిందితుల వద్ద నుంచి కీయా కారు,మోపెడ్ వెహికిల్,ఐప్యాడ్ యాపిల్ ఫోన్,7 మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.గంజాయి అమ్మేవారిలో లోకేష్ ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కాలేజ్ లో పీజీ విద్యానభ్యసిస్తున్నాడు.కొనుగోలు చేసే వారిలో ఒక మైనర్ ఉండగా,ఖమ్మం సిటీలోని గట్టయ్య సెంటర్ కు చెందిన కోడి సాయి సంపత్ వేటర్నిటీ డాక్టర్ ఉన్నారు.పట్టుబడ్డ వారంతా 18 నుంచి 30 ఏళ్లలోపు యువత ఉన్నారు.ఈ విలేకరుల సమావేశంలో త్రీ టౌన్,టూ టౌన్,త్రీ టౌన్ సీఐ లు పాల్గొన్నారు.

## ముత్తగూడెంలో ఎమ్మెల్యే మట్టా దంపతులు

### మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :**సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు పెనుబల్లి మండలంలో పర్యటించారు. పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామానికి చెందిన గర్నెపూడి వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులు రామకృష్ణ, పద్మలను అశ్విర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ముత్తగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన గుజ్జల రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూతని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, గూడూరు మాధవరెడ్డి, కావిటి సత్యనారాయణ, బొర్రా కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగా నిరంజన్ గౌడ్, వంగా దామోదర్, శీలం వెంకటేశ్వరెడ్డి, పసుమర్తి విశ్వనాథ్, గోగినేని రమేష్, మేకతోట్టి కాంతయ్య, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలు చెల్లించండి



### పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### పెనుబల్లి ఎంపీడీవో వినతి పత్రం అందజేత

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పెనుబల్లి మండల మల్టీపర్పస్ వర్కర్లు పెనుబల్లి మండలం ఎంపీడీవో అన్నపూర్ణకు వినతి పత్రం అందించారు. గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు సకాలంలో జీతాలు రాక కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నామని కుటుంబ పోషణ భారంగా మారిందని వాపోయారు. పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని ప్రతి నెల జీతాలు అందించి తమను ఆదుకోవాలని కోరారు. పంచాయతీ ట్రాక్టర్లు నడిపే వారికి లైసెన్సు, ఇన్సూరెన్స్, గుర్తింపు కార్డులు మంజూరు చేయించాలని కోరుతూ పెనుబల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అన్నపూర్ణకు వినతి పత్రం అందించారు. పెండింగ్ జీతాలు విధంగా మల్టీపర్పస్ వర్కర్లకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీవోని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశన రంగారావు, మండల ఉపాధ్యక్షులు వేము ఇజ్రాయిల్, పెనుబల్లి మండల పంచాయితీల మల్టీ పర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

## మొదటి నెల జీతంతో నిత్యవసర వస్తువులు వితరణ




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** సప్తపది లైన్స్ క్లబ్ ఆఫ్ వివిఎం బంజర్ ఆధ్వర్యంలో ఖమ్మం అన్నం సేవా ఫౌండేషన్ వారికి నిత్యవసర వస్తువులను వితరణగా అందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు పొట్రూ వెంకటేశ్వరావు కుమార్తె రాజ్యస ఉద్యోగం పొంది మొదటి నెల జీతంతో రూ.10వేలు విలువ చేసే బియ్యం, పళ్ళు, నిత్యవసర సరుకులను అన్నం ఫౌండేషన్ లోని పేద అనాధ వృద్ధులకు తమ వంతు సహాయంగా వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పొట్రూ రాజ్యస కుటుంబ సభ్యులు, అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని కడవరకు మోసిన మోకాళ్ల వెంకన్న.

### మోకాళ్ల వెంకన్న సంస్మరణ సభలో వక్తలు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి2)కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని కడవరకు మోసిన నిఖార్సైనా కార్యకర్త మోకాళ్ల వెంకన్న అని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు అన్నారు.సింగరేణి మండలం ఎర్రబోడు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ సభ్యుడు మోకాళ్ల వెంకన్న(62)ఇటీవల మూత్రపిండాల వ్యాధితో మృతి చెందాడు. ఆయన సంస్మరణ కార్యక్రమం శనివారం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన గిరిజన సంఘం,సీపీఎం నాయకులు మోకాళ్ల వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా వజ్జా రామారావు మాట్లాడుతూ సీపీఎం సిద్ధాంతానికి కట్టుబడిన నికార్సైనా కార్యకర్త అని కొనియాడారు.మాణిక్యారం, ఎర్రబోడు ప్రాంతాల్లో అనేక పోరాటాలలో భార్య మోకాళ్ల కౌసల్యతో కలిసి పని చేసిన మార్గదర్శకుడన్నారు.వెంకన్న సంస్మరణ కార్యక్రమానికి సీపీఎం నాయకులు పండగ కొండయ్య,కుర్సం శ్రీను,బజెడ్ల గోవిందరావు,పూనెం బాబు,కుందనపల్లి పవన్,చరప వీరస్వామి తదితరులు ఉన్నారు.

## పోటీ పరీక్షల ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం

### ఎంఏ మహమూది( మైనారిటిసంక్షేమశాఖాదికారి)



**వైరాసూర్యమేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్ మైనారిటీల సంక్షేమ శాఖ హైదరాబాద్ పోటీ పరీక్షల ఉచిత శిక్షణ గ్రూప్-1 ప్రీ లిమ్స్ పరీక్షల కోసం మైనారిటీస్ అభ్యర్థులకు గ్రూప్స లో ప్రతిభ చాటేందుకు ఉచిత శిక్షణ అందించనుంది. ఈ మేరకు రాష్ట్ర తెలంగాణ మైనారిటీల స్టడీ సర్కిల్ కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా నోటిఫికేషన్ జారీ చేసింది. ఆన్లైన్ ద్వారా డిగ్రీ పూర్తి చేసుకున్న మైనార్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించనైనది. ఇట్టి ఉచిత శిక్షణ(45)రోజులు ఇవ్వబడును. కావున ఆసక్తి అర్హత కలిగిన మైనారిటీ( ముస్లిం క్రైస్తవులు సిక్కులు బౌద్ధులు జైనులు పార్సికులు) అభ్యర్థులు తమ దరఖాస్తులను04-03-24 నుండి20-03-24 సాయంత్రం ఐదు గంటల లోపు వి. వెంకటాయపాలెం లోని నూతన కలెక్టరేట్ ఆఫీసులోని ఖమ్మం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయం రెండవ అంతస్తుఅంతస్తు%రూ%29 నందు సమర్పించాలని కోరారు. అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీ అభ్యర్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సెల్ సంక్షేమ అధికారి ఎం ఏ మహమూది ఒక ప్రకటనలో తెలిపారు.

## మాజీ స్పీకర్ శ్రీపాదరావుకు ఘన నివాళులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్ ఆధ్వర్యంలో పెనుబల్లి మండల పరిషత్ కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే. అన్నపూర్ణ, ఎంపీ ఓ వాల్మీకి కిషోర్, గణేష్ పాడు ఎంపిటిసి రత్నకుమారి,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతిని సద్వినియోగం చేసుకోవాలి



## 200 యూనిట్ల పథకంను ప్రారంభించిన ఎమ్మెల్యే



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–గృహ జ్యోతిని పథకంను వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. శనివారం టేకుల్లపల్లి మండలం కుంటాల గ్రామపంచాయతీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలలో భాగంగా 200 యూనిట్ల గృహ జ్యోతి పథకాన్నీ లాంఛనంగా బిల్లు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు గ్యారంటీలలో మొదటి రెండు 24 గంటల్లో అమలు చేయగా, ఇప్పుడు గృహజ్యోతి, ఈ నెలలోనే వంట గ్యాస్ సబ్సిడీని అమలు చేయడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్లను కూడా నిర్మించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. జిల్లాలో రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు లు జిల్లాకు అండగా ఉన్నారన్నారని, ఏ అభివృద్ధి జరగాలన్న జరుగుతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెసును గెలిపించుకొని దేశంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకొద్దామని పిలుపునిచ్చారు. విద్యుత్ జీరో బిల్ కూడా ఆ శాఖ అధికారులు చెప్పినట్లుగా విద్యుత్ వాడకం చేస్తే 200 యూనిట్లు దాటవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ ప్రభాకర్ రావు, ఏఈలు హట్కర్ దేవా, బుజ్జి కన్నయ్య, సబ్ ఇంజనీర్ ఎం ప్రసాద్, లైన్మెన్లు లక్ష్మీనారాయణ, జూనియర్ లైన్మెన్లు అబ్దుల్ మూదాఫిర్, జి. పవన్, మీటర్ రీడర్లు రాము, శివాజీ, అనిల్ , రుక్మయ్య, మాజీ సర్పంచ్ మోకాళ్ళ రమాదేవి, ఇస్లావత్ రెడ్యా నాయక్, కోరం సురేందర్ ఉమా, ఈది గణేష్, గ్రామస్తులు మోకాళ్ళ పోశాలు, అంబాలా మోహన్, బుగ్గ రమేష్, నరసింహారావు, నాయకులూ మూడు సంజయ్, మధురెడ్డి పాల్గొనగా, చిన్నారులు ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛము అందించడంతో చిన్నారులను ఆశీర్వదించారు.

## పట్టణంలోగృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– మున్సిపాలిటీ పరిధిలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సూచనలతో గృహజ్యోతి పథకాన్ని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు శనివారం ప్రారంభించారు.ఇందిరానగర్ లో స్వయంగా మున్సిపల్ చైర్మన్ అర్హులైన లబ్ధిదారులకు జీరో బిల్లును అందజేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలలో వెలుగు నింపుతున్న గృహ జ్యోతి పథకం జీరో బిల్లు అందజేస్తున్న క్రమంలో ప్రజల కలలో చూసి ఆనందం మరవలేనిదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదలకు మధ్యతరగతి కుటుంబాలకు లబ్ధి చేకూరాల ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో ముఖ్యమైన కరెంటు జీరో బిల్లును ఎదలకు మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని వారికి లబ్ధి చేకూరేలా సోనియమ్మ సూచనలతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. 200 యూనిట్లు లోపు వచ్చిన ప్రతి ఒక్కరికి జీరో కరెంటు బిల్లు అందజేస్తామని తెలిపారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో సుమారు 5000 కుటుంబాలకు ఈ పథకం లబ్ధి చేకూర్తుందని తెలిపారు. పేద మధ్యతరగతి కుటుంబాలు తినడానికి ఉన్నా లేకున్నా సకాలంలో కరెంటు బిల్లు చెల్లిస్తున్నారని వారికి గృహ జ్యోతి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. పట్టణ ప్రజలు ప్రజా పాలన లో దరఖాస్తులు చేసుకోని వారు ఉంటే ఎవరు కూడా కంగారు పడవద్దని మరల ధరకఖాస్తు చేసుకున్నటకు ఇల్లందు మున్సిపల్ ఆఫీసులో కౌంటర్ ఏర్పాటు చేసామని,అక్కడికి వెళ్లి మళ్లీ ప్రజా పాలన దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంత గొప్ప పథకాన్ని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో ప్రారంభించేందుకు నాకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ కోటేశ్వరరావు , ఏ ఏ ఓ గోవర్ధన్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఖమ్మంలో జరిగే మాహా ప్రదర్శన బహిరంగ సభను జయప్రదంచేయండి.: షేక్ యాకుబ్ శావలి.




ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)–ఈనెల 3, 4,5 తేదీల్లో ఖమ్మంలో జరుగు సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మాస్ లైన్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం జెకె సివిల్ ఓసి సోలార్ రైస్ మిల్, మస్టర్ అడ్డాల వద్ద కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ జనరల్ బాడీ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి జిల్లా నాయకులు వెంకన్న పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మారుతున్న రాజకీయాలకు అనుగుణంగా ప్రజాపంథా రాజకీయాల వెలుగులో కార్మికులు కర్షకుల హక్కుల పరిరక్షణకై కార్మికుల వేతనాల పెంపుకై ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతో ఉందని దానిలో భాగంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథాపార్టీ జాతీయస్థాయిలో ఏర్పాటు జరగటం శుభపరిణామని మూడు విప్లవ పార్టీల కలయిక కార్మిక వర్గానికి శుభపరిణామని రాబోయే రోజుల్లో కార్మిక పక్షాన అనేక ఆందోళన ఉద్యమాలు నిర్వహించి కార్మిక హక్కుల పరిరక్షణకై ఉద్యమిస్తామని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాల్సిన పాలక ప్రభుత్వాలు మొండిగా వ్యవహ రిస్తున్నాయని కార్మిక హక్కులు కాలరాస్తూ ఉన్నాయని అన్నారు. కార్మికుల పరిరక్షణకై జీతాల పెరుగుదలకు ప్రజా సమస్యల పరిష్కారం కై రాబోయే రోజుల్లో సిపి ఐఎంఎల్ మాస్ లైన్ కార్మిక సంఘం ఇఫ్ట్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.రేపు ఆదివారం నాడు ఖమ్మంలో జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభలో కార్మిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మేకల శీను, చారి ,రాజేశ్వరి,మంజు,లీల, తరుణ్, సైదా, నరేష్, సంజీవ్, బాలు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ దురంధరుడు కీర్తిశేషులు శ్రీపాదరావు

–భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు ఎపిఓ డేవిడ్ రాజు...



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):– ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయ దురంధరుడు కీర్తిశేషులు మాజీ శాసనసభ స్పీకర్ శ్రీపాదరావు ఎస్సీ, ఎస్టీ కులాల అభ్యున్నతికి పాటుపడి న మహనీయుడు అని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. శనివారం ఐటీడీఏ కార్యాలయ%శీ% సమావేశ మందిరంలో మాజీ లోక్ సభ స్పీకర్ దుదిల్ల శ్రీపాదరావు 89 వ ,జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనముగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రసంగించారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన శ్రీపాద రావు 1935 సంవత్సరంలో మార్చి 2న ధన్వాడ గ్రామం, కాటారం మండలం, జయశంకర్ భూపాలపల్లి తమ తల్లిదండ్రులైన మౌళి పటేల్ రాధాకృష్ణయ్య, కమలామయి దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య ధనవాడ గ్రామంలో పూర్తిచేసి, ఎస్ఎస్సి వరకు మంతని లోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తి చేశారని. ఇంటర్, డిగ్రీ హైదరాబాదులో పూర్తి చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత నాగపూర్ లో ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్.ఎల్.బి పూర్తి చేసి ప్రాక్టీస్ పెట్టారు. తండ్రి మరణాంతరం సొంత ఊరికి వచ్చిన శ్రీపాదరావు వ్యవసాయమే వృత్తిగా చేసుకుని గ్రామంలో స్థిరపడ్డారు. నాయకత్వ లక్షణాలు పునికి పుచ్చుకున్న శ్రీపాదరావు రెండుసార్లు గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోబడ్డారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షుని గా ఎన్నికైన తర్వాత ఎల్ ఎం బి చైర్మన్ పదవికి మంథని నుండి గెలిచారు.1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం తో విజయం తన సొంతం చేసుకున్నారు.శాసనసభ ఎన్నికల్లో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన పార్టీల మద్దతుతో శాసనసభ స్పీకర్ పదవిని అధిష్టించారు. 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో పరమపదించాడని, గత ప్రభుత్వం ఇతని పేరు మీద గుర్తుగా ఉండాలని శ్రీపాద ప్రాజెక్టును కూడా నిర్మించినట్లు ఆయన అన్నారు. అటువంటి మహనీయుడు చూపిన మార్గంలో మనమందరం నడిచి మన ఉద్యోగ ధర్మాన్ని గిరిజన ప్రజల సంక్షేమానికి పాటుపడాలని ఆయన అన్నారు. డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్.ఓ సురేష్ బాబు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఆర్ సి ఓ గురుకులం వెంకటేశ్వరరాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, ఏటీడీవో నరసింహారావు, వికాసం పాఠశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి, డిఎస్ఓ ప్రభాకర్ రావు, ఐటిడిఏ విభాగం లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి భద్రతలపరిరక్షణలో రాజీ పడేది లేదు

–భద్రాచలం సీఐ సంజీవరావు

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ ):–శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేదిలేదని, అసాంఘిక శక్తుల పట్ల కఠినమైన వైఖరి అవలంబిస్తామని భద్రాచలం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంజీవరావు అన్నారు. ఇటీవల జరిగిన సబ్ ఇన్స్పెక్టర్ల బదిలీల్లో భద్రాచలం విచ్చేసిన సంజీవరావు శనివారం భద్రా చలం సర్కిల్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా నూతన బాధ్యతలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ భద్రాచలం లో అసాంఘిక కార్యకలాపాలు ఎవరైనానిర్వహించినా, సంఘ వ్యతిరేక శక్తులు చట్ట వ్యతిరేక కార్యక్రమాలునిర్వహించినా తగిన చట్టపరమైన చర్యలు తీసుకొని శాంతిభద్రతలుకాపాడతామని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు తమకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ప్రజలకు ఎటువంటి కష్టము వచ్చినా ముందు జాగ్రత్త గానే పోలీసుల కు సమాచారం అందించాలని తగిన సమయంలో పోలీసులు స్పందిస్తారని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.



# మిర్చి దొంగలను చేదించిన టేకులపల్లి పోలీసులు

## – విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డి ఎస్ పి





టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండలంలో జరుగుతున్న వరుస మిర్చి దొంగతనాలను టేకులపల్లి పోలీసులు చేధించారు. ఇల్లందు డి ఎస్ పి ఎన్ చంద్ర భాను శనివారం టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరించారు. శుక్రవారం రాత్రి టేకులపల్లి ఎస్ ఐ షేక్ సైదా రాహుఫ్ ఆధ్వర్యంలో టేకులపల్లిలోని తడికలపూడి క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆటో ట్రాలీ ఏ పి39–టి ఎన్ – 5972 ట్రాలీ ఆటోలో ముగ్గురు వ్యక్తులు మిర్చి లోడు వేసుకొని తడకేలపూడి వైపు నుంచి టేకులపల్లి వైపుకు వేగంగా వెళుతుండగా వారిని ఆపి వారి పేర్లు అడగగా కోట రాంబాబు, మోకాళ్ళ కృష్ణ, దేవనబోయిన శ్రీనివాస్, అని వారిది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని గొల్లగూడెం అని చెప్పారన్నారు. వాహన కాగితాలు, మిర్చి లోడు గురించి అడగగా వారు తడబడ్డారని తెలిపారు. వారిని విచారించగా వారు ముగ్గురు గత పది రోజుల నుంచి టేకులపల్లి ఏరియాలో గల 9వ మైలు తండా, కోయగూడెం, తావుర్య తండా గ్రామాలలో మిర్చి దొంగతనం చేసినారని, 9వ మైలు తండా లో 20 బస్తాల మిర్చిని కళ్ళం నుంచే దొంగలించి, ఏన్కూరు మిర్చి మార్కెట్ నందు రూ. 1,20,000/– కు అమ్ముకున్నారని, కోయాగుడెం ఏరియాలో దొంగలించిన 20 బస్తాల మిర్చి ఒకచోట దాచినారని, తావూర్య తండా నందు దొంగలించిన 12 బస్తాల మిర్చి ని తీసుకొనిపోతుండగా పట్టుకున్నారని డి ఎస్ పి తెలిపారు. చేసిన నేరం ఒప్పుకున్నారని, వారి ముగ్గురి వద్ద నుండి 32 బస్తాల మిర్చి, 95,000/– ల నగదు, బజాజ్ ఆటో ట్రాలీ, 3 మొబైల్ ఫోన్ల ని స్వాధీన పర్చుకొని కోర్టుకు పంపిస్తున్నామన్నారు. మండలంలో మూడు మిర్చి దొంగతనాలు జరిగాయని, ఒక్క సారి జరిపిన వాహన తనికీతో మూడు దొంగతనాలు బయట పడ్డాయని వెల్లడించారు. రైతులకు నష్టం చేస్తే సహించేది లేదని, ఎంతటి వారినైనా కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. టేకులపల్లి సిఐ తాటి పాముల సురేష్, ఎస్. ఐ. సైదా రాహుఫ్, పోలీస్ సిబ్బందిని ఇల్లందు డిఎస్పి చంద్రబాను అభినందించారు. రైతులకు ఎలాంటి నష్టం జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. ఆరు కాలం కష్టపడి చేతికి వచ్చిన పంట పోతే రైతు ఆవేదన వర్ణాతీతం అన్నారు.

## రెండవ పర్యాయం రాజ్యసభ కు ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను కలిసిన దిండిగల రాజేందర్.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ప్రముఖ గ్రానైట్ వ్యాపారి పేదల పక్షపాతి పేదలపాలిటీ అపన హస్తం వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి) రెండవ పర్యాయం రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైనందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, పార్టీ వ్యవస్థాపక నాయకులు అయిన దిండిగల రాజేందర్ హైదరాబాదులోని వారి స్వగృహంలో కలిసి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర ఇల్లందు నియోజకవర్గ రాజకీయ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ శ్రేణులను అధైర్య పడొద్దు అని బి ఆర్ ఎస్ పార్టీకి పూర్వ వైభవం రానున్నదని ఓపికతో ఉండాలని కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పించాలని ఆయన కోరినట్లు దిండి గల తెలిపారు.

## ఎండాకాలం సెలవులు వెంటనే ప్రకటించాలి-సిఐటీయు

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు ఎండాకా లంలో సెలవులు ప్రకటించాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇల్లందు సిడీపీఓ ఆఫీసు ఎదుట శనివారం అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సీ డి పీ ఓ లక్ష్మీ ప్రసన్న కు అందజేశారు. అనంతరం ఈ ధర్నా కార్యక్రమంలో ఈసం వెంకటమ్మ మాట్లాడుతూ అంగన్వాడీలకు, హెల్పర్లకు, పిల్లలకు అందరికీ వేసవి కాలంలో సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని అన్నారు. అంగన్వాడి సెంటర్లకు ఇవ్వాల్సిన పాత బకాయిలు మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు దాహార్తి తీర్చేలా నీటి సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్లో ఉన్న స్టేషనరి బిల్లులు, గ్యాస్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్లో స్థానిక సమస్యలు అన్ని పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, ప్రాజెక్టు కార్యదర్శి,అధ్యక్షులు,కోశాధికారి కళ్లేపల్లి మరియా, షేక్ ఫాతిమా, సీ హెచ్ రాంబాయి,లు మాట్లాడారు. ఈ ధర్నా లోయూనియన్ నాయకులు ఆలేటి సంధ్య,చాపల కుమారీ,సుజాత, అరుణ,వెంకటమ్మ,శ్రీలత, రాంబాయి, సుభద్ర,సరిత, రాధ,రాజేశ్వరి, సుజాత,తదితరులు పాల్గొన్నారు.




## కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మండలం పరిధిలోని నీరు పేద కుటుంబాలకు,చెందిన ఆడపడుచులకు మంజూరైన 25 కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం అందజేశారుఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు

అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్)–ఐటిసి మమత సంస్థ హెచ్ఐఎంసి వారి ఆధ్వర్యంలో అశ్వపురం మండలం మొండికుంట గ్రామ పంచాయితీ కార్యాలయం లో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించడం జరిగింది. ఐటిసి వారి సహకారంతో మమత సంస్థ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలలో అనీమియ నివారణ మరియు పోషకాహారం తీసుకోకపోవడం వల్ల పిల్లలలో కలిగే న్యూట్రీషియన్ లోపం గురించి తెలియచేయటం, నివారించుటగురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కమటం నరేష్, సెక్రెటరీ ప్రవీణ్, ఎన్ జీ ఓ స్టాఫ్ హరిప్రియ ,ఏ ఎన్ ఎం లు, ఆశ వర్కర్స్, అంగన్వాడీలు పాల్గొన్నారు.



## ఎండాకాలం సెలవులు వెంటనే ప్రకటించాలి.




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు ఎండాకాలంలో సెలవులు ప్రకటించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం టేకులపల్లి సిడీపీఓ కార్యాలయం ఎదుట అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అంగన్వాడీలకు, హెల్పర్లకు, పిల్లలకు అందరికీ వేసవి కాలంలో సెలవులు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న వేతనాలు,అంగన్వాడి సెంటర్లకు ఇవ్వాల్సిన పాత బకాయిలు మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు దాహార్తి తీర్చేలా నీటి సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్లో ఉన్న స్టేషనరి బిల్లులు, గ్యాస్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్లో స్థానిక సమస్యలు అన్ని పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వీరన్న, నందిపాటి. రమేష్, అంగన్వాడి యూనియన్ మండల నాయకురాళ్లు శకుంతల , సారమ్మ, రాధ,రాజేశ్వరి,జయశ్రీ, సుజాత, భద్రమ్మ పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం ప్రారంభం

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహ జ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లు లోపు కరెంటు వాడే వినియోగదారులకు జీరో కరెంట్ బిల్లు జారీ ప్రక్రియ కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రంలో గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, ట్రాన్స్కో ఏ ఈ రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డులు కలిగి అర్హులైన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఒకవేళ ఎవరి కైనా ఏదైనా కారణాల వల్ల జీరో కరెంట్ బిల్లు రాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అలాంటి వారు మరలా తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకొని మండల పరిషత్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్న తరువాత ఈ నెల బిల్లు ను జీరో కరెంట్ బిల్లు గా మార్చి ఫోన్ నెంబర్ కి సందేశం పంపడం జరుగుతుందని అన్నారు. జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సాయనపల్లి ఎంపీటీసీ కలి కృష్ణా రావు, గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, మామకన్ను మాజీ సర్పంచ్ కోడెం ముత్యమాచారి, ఈసం కృష్ణ, విద్యుత్ సిబ్బంది రమేష్, మధార్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్ వాడి కేంద్ద్రాలకు మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలి



**– ఐసిడిఎస్ ఆఫీస్ ముందు సీఐటీయూధర్నా**
**– సిడిపిఓ చైతన్యకు వినతి పత్రాన్ని సమర్పించిన అంగన్వాడి ఉద్యోగులు , హెల్పర్లు**

చర్ల ,సూర్యా (మేజర్ న్యూస్)– సిఐటియు ఆధ్వర్యంలో శనివారం అంగన్ టీచర్లు ఐసిడిఎస్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు మే నెల మొత్తం అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించాలని టీచర్లకు హెల్పర్లకు ఒకేసారి నెలరోజుల పాటు వేసవి సెలవులను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ పిలుపుమేరకు శనివారం చర్ల ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో ప్రాజెక్టు కమిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఓ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి తెలంగాణఅంగన్ వాడిటీచర్స్హెల్పర్స్ యూనియన్ రాష్ట్రకమిటి సభ్యురాలు యం.విజయశీల, సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పసిపిల్లలు బాలింతలు గర్భినీలు తీవ్రఇబ్బందులు పడుతున్నారని పెర్కొన్నారు. మార్చి12నుండి ఒక్కపూటమాత్రమే అంగన్ వాడికేద్రాలను నిర్వహించేందుకు అనుమతించాలని డీ డబ్ల్యూ ఓ నికోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎండల తీవ్రత బాగా ఉంటుంది .సింగరేణి ఓపెన్ కాస్టు గణులవలన,అన్నీ జిల్లాల కంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మే నెలలో భగభగ మండే ఎండలు ఉంటాయి.మన జిల్లాలో ఉన్న 2060 అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వ పాఠశాలలకు ఇచ్చిన విధంగా మార్చి 12 నుండి ఒక పూట బడి అమలుచేయాలి.టీచర్స్ హెల్పర్స్ ఒకేసారి మే నెల అంత సెలవులు ఇవ్వాలని . మే నెల అంతా కోవిడ్ కాలంలో ఎలా అయితే టేక్ హోమ్ రేషన్ ఇచ్చి మే నెల అంతా సెలవులు ఇచ్చారు. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో మే నెల మొత్తం సెలవు ఇవ్వాలని .తెలంగాణ అంగన్ వాడీటీచర్స్ %డ%హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ కోరుతున్నదని . పెండింగ్ లో ఉన్న ఒక నెల జీతం, ఐదు నెలలుగా పెండింగ్ లో ఉన్న బిల్లులుచెల్లించాలి. బిల్లులు రాక అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు . కావున దయచేసి మన జిల్లాలో ఉన్న ఎండ త్రీవతను గుర్తించి ఒకపూట బడులు ,మే నెల అంతా వేసవి సెలవులు పెండింగ్ లో ఉన్న జీతాలు ,బిల్లులు ఇవ్వాలని కోరారు.ఈక్రింది సమస్యలపై సీడీపీఓ చైతన్య కి వినతిపత్రం అందజేశారు.ఈదర్నాలో యూనియన్ నాయకురాళ్ళు సత్యవతి సావిత్రి, కృష్ణవేణి, శాంతి,భవాని, శమతకమ్మ మణి,పుష్ప,నర్సమ్మ మంగవేణి తదితరులు పాల్గన్నారు.

# ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిల్ల జయంతి వేడుకలు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను శనివారం టేకులపల్లి తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగ భవాని మాట్లాడారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచారని, శ్రీపాదరావు స్పీకర్ గా పనిచేశారని అన్నారు. కాటారం మండలం దువ్వాడ గ్రామానికి చెందిన శ్రీపాదరావు సర్పంచ్ గా, సమితి ఉపాధ్యక్షుడిగా, ఎంఎల్ బి బ్యాంకు చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించారని అన్నారు.1983 నుండి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా గెలిచారు. 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు హత్య చేశారన్నారు. అజాత శత్రువుగా పేరొందిన శ్రీపాదరావును బుచ్చి పంతులు అని పిలిచేవారని ఆయన మరణానంతరం వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుతం ఆయన ఐటి, పరిశ్రమల శాఖల మంత్రిగా వ్యవహరిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో కీలక భూమిక పోషిస్తున్నారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం శ్రీపాదరావు జయంతిని అధికారికంగా చేపట్టాలని ఉత్తర్వు లు జారీ చేయడంతో జయంతి వేడుకలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ముత్తయ్య, ఆర్ఐలు రత్తయ్య, వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవీకాలం అయిపోయిన పదవి పై వ్యామోహం పోలే



**– విమర్శలకు తావిస్తున్న కొందరు మాజీ సర్పంచుల తీరు**

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )– మండలం లో ఐదేళ్ల పదవి కాలం అయిపోవడంతో సర్పంచులందరూ మాజీ సర్పంచులు అయిపోయారు. పంచాయతీల పాలన స్పెషల్ ఆఫీసర్ల చేతికి అప్పగించింది ప్రభుత్వం కానీ కొందరు మాజీ సర్పంచులు పదవిపై వ్యామోహం పోక కొందరు పంచాయతీ కార్యాలయాలకు వెళ్లి గతంలో లాగా పంచాయితీలో కొన్ని పనులు చేయాల్సిందిగా కార్యదర్శులకు హుకుం జారీ చేస్తున్నారు. పదవి అయిపోయిన అన్ని నేనే అన్నట్టు వ్యవహరించడంపై ఆయా పంచాయతీలో కార్యదర్శులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆయా పంచాయతీలలోని ప్రజలు కూడా పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**–ఆరుగురు అరెస్ట్..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలోని తంగేళ్ల గుంపు తోటలో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం అర్ధరాత్రి (తెల్లవారితే శనివారం) సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ సహిన సిబ్బందితో కలిసి స్థావరంపై దాడి చేశారు. ఆరుగురు పేకాటరాయులను అరెస్ట్ చేసి వారి వద్దనున్న 12 వేల 3 వందల రూపాయలు నగదు, 5 సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాదినపరుచుకున్నామని సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ సురేష్ ఉన్నారు.



## జీరో విద్యుత్ బిల్లులు అందజేసిన ఎంపీపీ సుజాత



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్ )– మండల కేంద్రంలోని మంచికంటి నగర్,నెల్లిపాక పంచాయితీ లో 200 యూనిట్ల లోపు కరెంట్ బిల్లు ను గృహజ్యోతి కార్యక్రమం లో భాగంగా లిజీరో లి బిల్లు ను తీసి లబ్ధిదారులకు కరెంట్ బిల్లును అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత అందచేశారు . ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్ కె ఖదీర్,ఎంపీటీసీలు కమటం నరేష్,గాదె జయ,నెల్లిపాక మాజీ ఉప సర్పంచ్ అక్కిన అచ్యుత రామారావు ,నాయకులు బిక్కసాని సత్యనారాయణ,వలబోజు మురళీకృష్ణ,గాదె వెంకటేశ్వర్లు,వరప్రసాద్ ,ఎస్ కె నాగుల్మీరా,అన్సారి,కర్రి భువన సంతోష్, విద్యుత్ అధికారులు ఏ ఈ మనిదీప్,లైన్ మెన్ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## హింసను వీడి జనజీవన స్రవంతిలో కలవండి.

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–మావోయిస్టులు హింసను వీడి జనజీవన స్రవంతిలో కలిసి అభివృద్ధికి సహకరించాలని గుండాల పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మీ కుటుంబం మీ కోసం ఎదురు చూస్తుందని, మీ ఊరు రమ్మంటుంది అని, మీ స్వేచ్ఛకు అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం భరోసా ఇస్తుందని, కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి అమూల్యమైన జీవితాలను కాపాడుకోవాలని, ఎటువంటి షరతులు లేకుండా జనజీవన స్రవంతిలో కలిస్తే తెలంగాణ ప్రభుత్వం మీకు భరోసా ఇస్తుందని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నిండు జీవితానికి రెండు చుక్కలు

**–పోలియో అవగాహన ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ దివ్యనయనా**

చర్ల , సూర్య (మేజర్ న్యూస్ )– మండలం లోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో శనివారం డాక్టర్ దివ్యనయనా పోలియో అవగాహన ర్యాలీ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల మూడవ తేదీన పోలియో ఆదివారం దేశవ్యాప్తంగా పాటించడం జరుగుతుంది ఆరోజు 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా ఎవరైనా ఆరోజు పోలియో చుక్కలు వేయించ లేకపోతే అదనంగా 4,5 తేదీల్లో పిల్లలకు వేయించ వచ్చని తెలిపారు. దేశాన్ని పోలియో రహిత దేశంగా చేయడమే లక్ష్యం అన్నారు చిట్టచివరి కేసు 2011లో నమోదయిందన్నారు ఈ పోలియో మన దేశంలో అయితే లేదు కానీ మన పక్క దేశాల్లో ఉన్న పాకిస్తాన్ , ఆఫ్ఘనిస్తాన్ దేశాల్లో ఉంది ఇది గాలి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి కాబట్టి రెండు చుక్కలు వేయిస్తే నిండు జీవితాన్ని పిల్లలకి ఇవ్వొచ్చని తెలిపారు. ప్రధానంగా ఐ రిస్క్ ప్రాంతాల్లోనూ, స్లమ్ ఏరియా, సంచార్జాతులు ప్రాంతాల్లో ప్రధానంగా దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. అన్ని ప్రధాన కేంద్రాల్లో పాయింట్లు పెట్టి పోలియో చుక్కలు అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణపురం హెచ్ఎం రఘు ఉపాధ్యాయులు, డిపిఎంవో సత్యనారాయణ, పీహెచ్ఎన్ పద్మావతి, హెచ్ ఇ ఓ బాబురావు హెల్త్ అసిస్టెంట్లు సుబ్బారావు వేణు సిబ్బంది పాల్గొన్నారు.



# హైకోర్టు న్యాయమూర్తులను కలిసిన ఎమ్మెల్యే కూనంనేని

**-భద్రాద్రి జిల్లా కేంద్రంలో లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు చేయాలి**
**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**
**- హైకోర్టు న్యాయమూర్తులు భీమపాక నగేష్, ఖాజా శరత్, ఇ.వి.వేణుగోపాల్ లను మర్యాదపూర్వకంగా విజ్ఞప్తి చేసిన కూనంనేని**
**- న్యాయమూర్తులను శాలువా, బొకేలతో సన్మానించిన ఎమ్మెల్యే**





కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-దమ్మపేటలో జూనియర్ సివిల్ జుడీషియల్ కోర్టు ప్రారంభోత్సవానికి వెళుతున్న క్రమంలో సింగరేణి బంగ్లోస్ గెస్ట్ హౌసులో హైకోర్టు న్యాయమూర్తులు భీమపాక నగేష్, ఖాజా శరత్, ఇ.వి.వేణుగోపాల్ లను శనివారం కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, బొకేలతో సన్మానించారు. పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం కేంద్రంలో లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు చేయాలని, పెద్ద సంఖ్యలో కార్మికులు ఉన్నారని, వారి న్యాయపరమైన సమస్యలకోసం వరంగల్ వెళ్లాల్సి వస్తుందని, ఈ సమస్యను పరిగణలోకి తీసుకొని కొత్తగూడెం కేంద్రంగా లేబర్ ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తులకు తెలిపారు. తన ప్రతిపాదనపై న్యాయమూర్తులు సానుకూలంగా స్పందించారని కూనంనేని ఈ సందర్భంగా తెలిపారు .

# న్యాయవాదులు న్యాయబద్ధంగా పనిచేయాలి..

**-అక్రమార్గంగా పనిచేస్తే అంతరాత్మ క్షోభిస్తుంది..**
**-న్యాయాన్ని బ్రతికించండి.. క్లయింట్ ను కాపాడండి..**
**-కోర్టు ఏర్పాటుకు న్యాయవాది ఎం.వి రాజేంద్రప్రసాద్.పనితీరు భేష్...**
**-దమ్మపేట కోర్టు ప్రారంభోత్సవంలో హైకోర్టు న్యాయమూర్తులు...**







దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) న్యాయవాదులు న్యాయబద్ధంగా పనిచేసి న్యాయాన్ని బ్రతికించి.. న్యాయవాదులను నమ్ముకున్న క్లయింట్ కు న్యాయం చేయాలని..తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు ఇవి వేణుగోపాల్, భీం పాక నగేష్, శరత్.. లు అన్నారు శనివారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యుడీషియల్ కోర్టు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులను బార్ అసోసియేషన్ న్యాయవాదులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా పట్టణ వేద పండితులు కామవరపు విజయ మారుతి శర్మ వేద మంత్రాలతో, ఘన ఆశీస్సులతో హైకోర్టు న్యాయ మూర్తులను కోర్టు ప్రాంగణంలోకి ఆహ్వానించి కోర్టు ప్రారంభోత్సవం ను నిర్వహించారు అనంతరం దమ్మపేట కోర్టు న్యాయమూర్తి విధులు నిర్వహించి మూడు కేసులను పరిశీలించారు కోర్టు ప్రాంగణంలో అటవీ శాఖ అధికారి కరుణాకరచారి ఆధ్వర్యంలో మొక్కలను నాటేరు ఈ క్రమంలోనే న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు ఇవి వేణుగోపాల్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన దమ్మపేటకు కోర్టును తీసుకురావడానికి కృషి చేసిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంవి రాజేంద్రప్రసాద్ ను ఆయన సమాచార న్యాయవాదులను అభినందించారు ఈ దిశలోనే న్యాయవాదులందరూ న్యాయబద్ధంగా పనిచేసే న్యాయాన్ని కాపాడే దిశలో ప్రతి ఒక్క న్యాయవాది పాటుపడాలని అన్నారు ఈ న్యాయస్థానం ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించిన క్లయింట్ లకు న్యాయం జరిగేలా కృషి చేయాలని న్యాయవాదులకు సూచించారు అంతేకాకుండా డబ్బే ప్రధానం కాకుండా ఆత్మ అభిమానాన్ని కాపాడుకోవాలని తనను నమ్ముకొని వచ్చిన క్లయింట్ శ్రేయసే లక్ష్యంగా పని చేయాలని అన్నారు అంతేకాకుండా ఇక్కడ న్యాయస్థానాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు అనంతరం న్యాయమూర్తి శరత్ మాట్లాడుతూ గతంలో భద్రాచలం మొబైల్ కోర్టులో పని చేసినప్పుడు దమ్మపేట పరిసర ప్రాంతాల నుండి ఎన్నో కేసులను పరిష్కారం చేశానని నేడు ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు గతంలో కేసులు పరిష్కరించుకున్న వారు తనను వచ్చి కలిసారని చాలా ఆనందం వేసింది అని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులను రైతు సమన్వయ సంఘం నాయకులు దారా యుగంధర్, జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, న్యాయవాది గొంది మురళీమోహన్ సంధ్య దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు జ్ఞాపికాలను అందించారు ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దిశా కమిటీ జిల్లా సభ్యులు గారపాటి సూర్యనారాయణ, తదితర ప్రజా ప్రతినిధులు, న్యాయ మూర్తులు పాల్గొన్నారు.

## వేగవంతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

**-అనతికాలంలోనే పల్లె పల్లెకు రహదారుల సౌకర్యం ఆవిష్కృతమవుతుంది.**
**-పాల్వంచ ఏజెన్సీ గ్రామాలకు సకల సౌకర్యాలు కల్పించేవరకు విశ్రమించను.**
**-కోటి 45 లక్షల రూపాయల నిధులతో పాల్వంచ మండలంలో అభివృద్ధి పనులు చేపట్టాం.**
**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు.**
**-వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**





పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)- అత్యంత వేగవంతంగా నియోజవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం పాల్వంచ మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామాలైన చంద్రాల గూడెం రేకులగూడెం మల్లారం ఉల్వనూర్ ఉల్ సత్యనారాయణపురం యానం బైల్ ప్రభాతి నగర్ ఇల్లందు పాడు తండా సూరారం సోమల గూడెం లో పోటీ 45 లక్షల రూపాయల ఎన్ఆర్జిఎస్ విధులతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అనతికాలంలోనే పల్లె పల్లెకు రహదారుల సౌకర్యం కల్పించేందుకు ప్రణాళిక రచించామని అన్నారు. తనపై నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన ఏజెన్సీ ప్రజల సకల సౌకర్యాలు కల్పించేంతవరకు విశ్రమించను హామీ ఇచ్చారు. పదికాలాలపాటు అభివృద్ధిపనులు నిలిచి ఉండేలా చేపట్టాలని, నిర్మాణాల్లో ఎలాంటి నాణ్యత లోపించినా ఉపేక్షించేదిలేదని అధికారులు తరచుగా పనులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో రోడ్లు, డ్రైనేజిలు, కల్వర్టులు, ఇతర అభివృద్ధి నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల మౌలిక అవసరాలైన రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.గతం కంటే మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో నిధులు రాబట్టేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని అన్నారు. అందరి సహకారంతో అభివృద్ధి చేసుకున్నామని, మరింత అభివృద్ధి సాదించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి, వార్డుకు కనీస మౌలిక వసతులు కల్పించడంతోపాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి %ాఖ% సాబీర్ పాష, జెడ్పీటీసీ బరిపాటి వాసు, ఎమ్మార్వో, ఎంపీడీవో, పంచాయతీ రాజ్ %ణజు%, సిడిపిఓ, రూరల్ ఎస్సై, సిపిఐ నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్ గుండాల నాగరాజు, చినగారపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న కొత్త సురేష్, వైయస్ గిరి ఎస్ కే పాషా, %బ% హరీష్, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు ఎర్రం శెట్టి ముత్తయ్య కొండా వెంకన్న కొత్తపల్లి సోమయ్య పైడిపల్లి దుర్గమహేష్, ఎంపీటీసీలు మాజీ సర్పంచులు విద్యుత్ శాఖ అధికారులు ఫారెస్ట్ శాఖ అధికారులు గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్లు మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణసాగర్ ఎఫ్ బి వో సస్పెన్షన్

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-విధుల్లో అలసత్వం వహించినందుకు ఎఫ్ బి ఓ సస్పెన్షన్ చేసిన సంఘటన శనివారం మండల పరిధిలోని కృష్ణసాగర్ లో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఫారెస్టు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని కృష్ణసాగర్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న శ్రీదేవిని ఫారెస్ట్ డీఎఫ్ఓ కిష్టాగౌడ్ సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. కృష్ణసాగర్ ప్రాంతంలో కొందరు అక్రమంగా గుడిసెలు వేసుకుని ఉండగా వాటిని తొలగించే క్రమంలో ఎఫ్ బి ఓ విధుల్లో అలసత్వం వహించినందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిసింది.

# పెద్దమునగాల పురుషోత్తనికి మూడు ఉద్యోగాలు..



కొణిజటర్ల సూర్య (మేజర్ న్యూస్)...

ఒక ఉద్యోగం రావటం చాలా కష్టమైతే ఒక్కరికే మూడు ఉద్యోగాలు సాధించటం అభినందనీయం... మండలంలోని పెద్దమునగాల గ్రామానికి చెందిన చేరుకుమల్లి.లక్ష్మయ్య స్వరాజ్యం దంపతుల కుమారుడు పురుషోత్తంనికి ప్రభుత్వం నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఒకే సారి మూడు ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించాడు.ఇటీవల నిర్వహించిన గురుకులం పోటీలో( జే ఎల్,పిజిటి, టిజిటి) లలో ఉద్యోగం సాధించిన పురుషోత్తం నకు గ్రామస్తులు ,శ్రేయోభిలాషులు, మండలంలోని పలువురు అభినందించారు.సీపీఐ పార్టీ మండల కార్యదర్శి వేములకొండ.రమేష్ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.గ్రామంలో యువతకు పురుషోత్తం ఆదర్శంగా నిలిచారు.

## పోలియో రహిత సమాజం లక్ష్యంగా ముందుకు సాగాలి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

పోలియో రహిత సమాజం లక్ష్యంగా ముందుకు సాగాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య పిలుపునిచ్చారు.మండల పరిషత్ కార్యాలయం లో శనివారం పల్స్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని 32 గ్రామపంచాయతీలలో 1,971 మంది చిన్నారుల ను గుర్తించినట్లు తెలిపారు. ఆదివారం రెండు రూట్ల నుంచి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. మొత్తం 21 కేంద్రాల వద్ద పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు తప్పనిసరిగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.మెబైల్ టీమ్ ను కూడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అదే విధంగా 4..5 తేదిలలో వైద్య సిబ్బంది ఇంటింటా తిరిగి పోలియో చుక్కలు వేసే విధంగా కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. విధులు పట్ల నిర్లక్ష్యం చేస్తే సహిచెంది లేదని హెచ్చరించారు.పనుల కోసం వలసలు వచ్చిన వారికి

## ఎంపీ దామోదరరావు మాతృమూర్తి మృతికి నామ నాగేశ్వరరావు సంతాపం

### – ఆండాళమ్మకు ఘన నివాళి



ఖమ్మం, మార్చి 02 : సూర్య మేజర్ న్యూస్

రాజ్యసభ సభ్యులు దీవకొండ దామోదర్ రావు మాతృమూర్తి అండాళమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఆమె మృతి చెందారన్న సమాచారం తెలిసిన వెంటనే నామ స్పందించి, నివాలర్పించారు. దామోదర్ రావు , వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి,దైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అండాళమ్మ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని నామ దైవాన్ని ప్రార్థించారు.

# కళ్యాణలక్ష్మీ మరియు షాదిముబారక్ చెక్కుల పంపిణీచేసిన

## - వైరా ఎమ్మెల్యే రాంబాస్ నాయక్

వైరాసూర్యమేజర్ న్యూస్

వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా కళ్యాణలక్ష్మీ మరియు షాదిముబారక్ చెక్కుల పంపిణీ చేసి ఎమ్మెల్యే శ్రీ మాళోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.బి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లబ్బిదారులకు అందిస్తున్న కల్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులు ఈ ఆర్థిక సహాయాన్ని లబ్బిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఈ చిరు కానుకను స్వీకరించి మీ ఆర్థిక అవసరాలను బట్టి ఉపయోగించుకోండి అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు ఆర్థిక అభివృద్ధి జరిగింది ఇతర ఏ పార్టీలైన వాళ్ళ స్వాలబలకు పనిచేస్తుంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయి అని వివరించారు రానున్న రోజుల్లో మరెన్నో ప్రోత్సహాలతో కాంగ్రెస్ ప్రభుత్వం మీ ముందుకు చేస్తుంది అని రేపు జరగబోయే లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనీ కేంద్రంలో అధికారంలోకి తీసుకొచ్చేందుకు మీ అందరి మద్దతు కావాలని కాంగ్రెస్ పార్టీనీ ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో వారితో పాటు వైరా మండల అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శివ స్వాముల పాదయాత్ర

## –కూసుమంచి నుంచి జీళ్ళ చెరువు వరకు సాగిన యాత్ర

## –శివ నామ స్మరణతో యాత్రలో పాల్గొన 300మంది శివ స్వాములు



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....

మండల కేంద్రంలో కాకతీయుల కాలం నాటి అతి పురాతన శివాల యంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 300 మంది భక్తులు శివమాల ధరించారు. నిత్యం స్థానిక శివాలయంలో పూజా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు.శనివారం జీళ్ళ చెరువులోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోనుటకు శివ మాలధరణ స్వాములు కూసుమంచి శివాలయం నుండి శివనామ స్మరణ చేసుకుంటూ కాలినడకన యాత్ర చేశారు.ఈ సందర్భంగా వారు ప్రతి ఏటా శివమాల ధరించినప్పుడు జీళ్ళ చెరువులోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటామన్నారు. అనంతరం జక్కేపల్లి గ్రామంలోని నూతనంగా ఏర్పాటు చేసిన సత్య సాయి బాబా మందిరములో పాల్గొని భక్తి శ్రద్ధలతో భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ సర్పంచ్ చెన్న మోహన్ స్వామి,జొన్నలగడ్డ రవి స్వామి, తిరుమల రావు స్వామి,దేవా స్వామి, నాగరాజు స్వామి,చెన్న నవీన్ తదితర స్వాములు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజార్టీ సాధించేందుకు కృషి చేయాలి

## –జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద రెడ్డి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ కు భారీ మెజార్టీ సాధించేందుకు ప్రతీ కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద రెడ్డి అన్నారు.మండలం లోని గువ్వలగూడెం, ముజ్జుగూడెం, సదాశివాపురం, భైరవునిపల్లి, అనాసాగారం గ్రామాలలో శనివారం పర్యటించారు.పలువురు ను పరామర్శించారు. నూతన వధువరులను ఆశ్వీరదించారు.అనంతరం గువ్వలగూడెం లో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీ కోసం పాటుపడాలని సూచించారు.గత పాలకుల కారణంగా అభివృద్ధి పట్ల వివక్ష చూపారని అన్నారు. కానీ ఇక నుంచి గ్రామాలలో అభివృద్ధి పరుగులు పెట్టించేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక కార్యచరణ రూపొందించారని అన్నారు.గువ్వలగూడెంలో దళిత కాలనీ కి రహదారి తాగునీటి కోసం పైపులైన్ మంత్రి ఏర్పాటు చేయించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్,నాయకులు నెల్లూరి భద్రయ్య,వెన్నపూసల సీతారాములు,బచ్చలకూరి నాగరాజు, జెర్రీపోతుల అంజని,వెగికినాటి లక్ష్మీనరసయ్య కడియాల నరేష్ గల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బేబీ మూన్ స్కూల్లో ఘనంగా ఈ- డాక్ టాలెంట్ డే





ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)

నగరంలోనిబేబీ మూన్ పాఠ శాల లోఈ –డాక్ టాలెంట్ డే ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు నేర్చుకున్నటువంటి అంశాలను.ప్రయోగాత్మకంగా,ఎక్స్పోను సం దర్శించుటకు వచ్చిన తల్లిదండ్రుల ను ఆకట్టుకునే విధంగా వివరించారు. ఈ కార్యక్ర మానికి న్యాయ నిర్ణేతగా ప్రొఫెసర్ డాక్టర్ అర్పిత వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు ఎంతో నైపుణ్యంగా చాలా తేలికగా విషయాన్నీ స్పష్టంగా వివరించారని తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాల వలన భాష నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్ సామాజిక సంబంధాలు పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వపి ంచిన యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను వారికి సహకరించిన తల్లిదం డ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న మంచి నైపుణ్యాలను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 45 సం" ల నుండి సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తూ, మారుతున్నా సామాజిక పరిస్థితుల కు అనుగుంగావిలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలియజేశారు. భవిష్యత్తులో పూర్తిస్థాయిలో టెక్నాలజీ ద్వారా విద్యను బోధిస్తామని పోటీ ప్రపంచంలో మా విద్యార్థులను గౌరవప్రదమైన సమాజం లో భాగస్వాములను చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

# ఎంపీ వద్దిరాజుకు కేసీఆర్ ఆశీస్సులు

**–కుటుంబ సమేతంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన రవిచంద్ర**





ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): రాజ్యసభ ఎంపీగా తనకు రెండోసారి అవకాశమిచ్చిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను వద్దిరాజు రవిచంద్ర శనివారం కృతజ్ఞతాపూర్వకంగా కలిసారు. హైదరాబాద్ నందినగర్ లోని కేసీఆర్ నివాసంలో ఎంపీ రవిచంద్ర కుటుంబ సమేతంగా కలిసి, ఆయన ఆశీస్సులు అందుకున్నారు. తనను పెద్దల సభకు రెండోసారి ఎంపిక చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ను కేసీఆర్ భుజం తట్టి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పార్లమెంట్ లో బీసీల గొంతుకగా నిలవాలని కేసీఆర్ రవిచంద్ర కు సూచించారు. కేసీఆర్ ను కలిసిన వారిలో.. సతీమణి విజయలక్ష్మి, కూతురు, అల్లుడు డాక్టర్ గంగుల గంగాభవాని, సందీప్, అన్న కొడుకు వద్దిరాజు నాగరాజు, మనవళ్లు సనవ్, సౌరవ్ లు ఉన్నారు.

# వి డి జి 1గా నంబూరు మధు నామినేషన్



వైరాసూర్యమేజర్ న్యూస్:ు

లయన్ వి డి జి 2 నంబూరు మధుసూదన్ రావు వి డి జి 1గా నామినేషన్ పత్రాలను జిల్లా నామినేషన్ కమిటీ చైర్మన్ లయన్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావు నామినేషన్ కమిటీ సభ్యులు చింతో జు నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ గతంలో నంబూరు మధుసూదన్ రావు ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాలో ప్రతి క్లబ్ నీ సందర్శించి ప్రతి క్లబ్ కు సేవా కార్యక్రమాల్ని అందించారని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో అందరికీ అందుబాటులో ఉంటారని వారి యొక్క వృత్తి వ్యాపారం ద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారని అనేక ట్రస్టులకు ట్రస్ట్ గా ఉన్నారని గతంలో అధ్యక్షులుగా జోన్ చైర్మన్ గా రీజియన్ చైర్మన్ గా జిల్లా కమిటీ సభ్యులుగా కొనసాగుతూ కమ్యూనిటీ సర్వీసెస్ చైర్మన్ గా వి డి జి 2 గా జిల్లాలో సేవలు అందించి గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ మాట్లాడుతూ మార్చి 10వ తారీఖున రీజియన్ త్రీ రీజన్ మీట్ ఉంటుందని రీజన్ త్రీ లో ఉన్న క్లబ్బులన్నీ పాల్గొని జయప్రదం చేయాలని వీడిజీ వన్ గా నంబూరి మధుసూదన్ రావు ను ఏప్రిల్ 13న జరిగే జిల్లా కన్వెన్షన్ లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు వనమా విశ్వేశ్వరరావు నూకల శ్రీనివాసరావు గజ్జల కృష్ణమూర్తి మాదినేని సునీత నంబూరి రామారావు నాళ్ళ నాగేశ్వరరావు వై.బుచ్చి రామారావు, పులి కృష్ణార్జునరావ్, తదితరులు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ కోర్స్ పోటీ పరీక్షల శిక్షణ కొరకు ఉమ్మడిజిల్లాల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

**– షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ**

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించబడే ఐదు నెలల ఫౌండేషన్ కోర్స్ రాష్ట్రస్థాయి పరీక్షలతోపాటు బ్యాంకింగ్, ఆర్.ఆర్.బి, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగ అభ్యర్థుల నుండి ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలు తెలిపారు. ఎంపికైన100 మంది అభ్యర్థులకు రెసిడెన్షియల్ పద్ధతిలో ఐదు నెలల భోజన వసతి తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ సి.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలియజేసినట్లు జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, డిప్యూటీ డైరెక్టర్ ఎస్సీ స్టడీ సర్కిల్ సెక్రెటరీ కస్తాల సత్యనారాయణ తెలిపారు. ఈ కోర్సులో ఎస్సీలకు 75శాతం ఎస్టీలకు 10 శాతం బీసీలకు 15 శాతం దివ్యాంగులకు 5 శాతం,మహిళలకు 33 .3శాతం రిజర్వ్ చేయబడినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం మూడు లక్షల రూపాయలకు మించరాదని, ఉద్యోగిగా ఉండరాదని 2023 24 సంవత్సరంలో ఈ విద్యాసంస్థలు చేరి ఉండరాదని బిఏ బీకాం బీఎస్సీ బీటెక్ బిఎస్సి అగ్రికల్చర్ బీఫార్మసీ అర్హత కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల ఆరో తేదీ అని తెలిపారు. వెబ్సైట్ టి. ఎస్. స్టడీ సర్కిల్ .సి ఓ .ఇన్ నందు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్ష మార్చి 10 ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నగరంలోని ఎస్.ఆర్ అండ్ బిజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉంటుందని, హాల్ టికెట్లను ఈనెల ఏడో తేదీ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 18 నుంచి ఆగస్టు నెల 17 వరకు ఐదు నెలల ఉచిత భోజన వసతి తో కూడిన శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. గతంలో ప్రభుత్వ శిక్షణ పొందిన వారికి రెండోసారి అవకాశం లేదని తెలిపారు. ఈ మధ్యకాలంలో రెండు నెలల ఎస్సై, కానిస్టేబుల్, గ్రూప్ పరీక్షలకు కోచింగ్ తీసుకున్న వాళ్లు అర్హులని తెలిపారు. సమాచారం కొరకు టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఆఫీస్ 040–23546552, హానరరీ డైరెక్టర్ 9848494290 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:–

ముదిగొండ మండల కేంద్రంలో మండల నాయకులు యాండ్రాతి నాగరాజు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సంస్మరణ సభలో ఎం ఎస్ పి మండల కో కన్వీనర్ పడిశాల నాగేశ్వరరావు మాదిగ, మండల సీనియర్ నాయకులు కట్టకూరి సురేష్ మాదిగ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లడుతూ మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం యావత్తు మాదిగ జాతి వారి అమరత్వం మరువలేనిదని ,జాతి అస్థిత్వం కోసం, ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం దండోరా పోరులో భాగమై తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మాదిగ అమరులు వీరులు, వారు ఎల్లపుడూ మాదిగ ప్రజల గుండెల్లో నిలిచే ఉంటారనీ వారి త్యాగాలను స్మరిస్తూ మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది అలాగే మాదిగ అమరుల ఆశయ సాధన కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జాతి యావత్తు పునరంకితమై ముందుకు సాగాలి.. జాతి కోసం సమాజ బాగు కోసం సామాజిక న్యాయ నినాదమై ఉద్యమించాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇరుకు రమేష్ మాదిగ, గ్రామ నాయకులు కట్టకూరి ఉమా రావు, బలంత్ కిరణ్, బలంతు వీరబాబు, దున్న నాగబిక్షం, చింత మాల్సుర్, గుంజులూరి వెంకటేష్, బొడ్డు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు వందనం...!

## - మంత్రి పొంగులేటి ఔదార్యానికి కృతజ్ఞతలు తెలుపుకున్న బాధితుడు





ఖమ్మం : సూర్య మేజర్ న్యూస్

సరిగ్గా రెండు నెలల క్రితం (జనవరి 2న) తిరుమలాయ పాలెంలో ప్రజా పాలన సభ ముగించుకుని మంత్రి పొంగులేటి ఖమ్మం వస్తున్న సమ యంలో ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి వద్ద వరంగల్ - ఖమ్మం ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. గమనించిన మంత్రి హుటహుటిన తన కాన్వాయ్ ను ఆపి ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయ పడిన ఓ వ్యక్తికి ధైర్యం చెప్పారు. అనంతరం 108 ద్వారా ఖమ్మంలోని తన కిమ్స్ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించేందుకు చొరవ చూపారు. ప్రస్తుతం తీవ్రగాయాల బారి నుంచి కోలుకున్న ఆ వ్యక్తి కుటుంబ సమేతంగా రెండు రోజుల క్రితం ఖమ్మం పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి తన పట్ల చూపిన ఔదార్యానికి కృతజ్ఞతలు తెలుపుకున్నాడు. ఆరోగ్యం సరిగ్గా చూసుకోవాలని బాధితుడికి మంత్రి పొంగులేటి సూచించారు. ఎల్లవేళలా ఆపదలో అండగా ఉంటాననే భరోసా కూడా ఇచ్చారు.

# నేడు పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి..



సింగరేణి(కారేపల్లి మార్చి2:)

సింగరేణి మండల వ్యాప్తంగా నేడు అదివారం నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్న పల్స్పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాటు పూర్తి చేసిన్నట్లు సింగరేణి మండల వైద్యులు డాక్టర్ సురేష్ శనివారం తెలిపారు. ఆరోగ్యకేం ద్రంలో డాక్టర్ మాట్లాడుతూ.. సింగరేణి మండలంలో మొత్తం 5196 మంది 5 సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారులు ఉన్నారని,వీరందకి పోలియోచుక్కలు వేసేందకు 65 బూత్లు ఏర్పాటుచేసిన్నట్లు సురేష్ తెలిపారు.

# నేడు సత్తుపల్లి, వైరా నియోజకవర్గాల్లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

ఖమ్మం సూర్య బ్యూరో:



కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సత్తుపల్లి, వైరా నియోజకవర్గాల్లో నేడు ఆదివారం పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి . పర్యటనలో భాగంగా ఉద యం పదిగంటలకు వేంసూరు మం డలం వెంకటాపురంలో జరిగే అంకమ్మ తల్లి దేవాలయ అన్నదాన కార్యక్ర మంలో పాల్గొంటారన్నారు. అనంతరం పలు శుభకార్యక్రమాలకు హాజరవ ుతారని తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి తల్లాడ మండలంలో జరిగే పలు శుభకార్యక్రమాలకు, ప్రయివేటు కార్యక్రమాలకు హాజరవుతారని తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ముచ్చటిస్తారన్నారు. అదేవిధంగా పలు శుభకార్యక్రమాల్లో హాజరవుతారని తెలిపారు. సాయంత్రం ఆరుగంటల నుంచి కల్లూరు మండలంలో జరిగే పలు శు భకార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై ప్రసాద్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ఇందిరా డైరీ డ్రీమ్ ప్రాజెక్టుపై అవగాహన కార్యక్రమం

బోనకల్ సూర్య మేజర్ న్యూస్

మార్చి 2 బోనకల్ మండలం మధిర నియోజకవర్గం డిప్యూటీ సిఎం బట్టీవిక్రమార్క మల్లు వారి డ్రీం ప్రాజెక్ట్ అయిన బోనకల్ లో నిర్మించ బోయే ఇందిరా డైరీ ప్రాజెక్ట్ గురించి అవగాహనా కార్యక్రమానికి పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ డి. సీతక్క ఆదేశాలతో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ కుమార్, అడిషనల్ డి ఆర్ డి ఓ బాలస్వామి, డిపిఎం లు వేణుగోపాల్, సతీష్, ఎపిఎం లు జె. లక్ష్మణరావు, పద్మలత ఇందిరాడైరీ అండ్ మండల సమాఖ్య ల నుండి అన్నపూర్ణ, లలిత, అర్చన, చాంద్ బీ, రెహాన, రమణ, రజని, ఆదిలక్ష్మి తదితరులతో పాటు సిబ్బంది కమలాకర్ జాన్సీ, పుల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులతో సమావేశం ఇందిరా డైరీ ప్రాజెక్ట్ రూపాకల్పనపై జరుగుతున్న వివిధ దశలను ఖమ్మం అడిషనల్ డీర్డీఓ నూరుద్దీన్, ఎపిఎం లు జె లక్ష్మణరావు, ఏ.పద్మలత తో పాటు డైరీ ఏంఎస్. పాలకవర్గ సభ్యులైన అన్నపూర్ణ, లలిత రజని చాంద్ బి. ఆదిలక్ష్మి, రమణ తదితరులచే వివరించడం జరిగింది. అనంతరం మండల సమాఖ్య ఇం దిరా డైరీ వారు ములుగు డిఆర్ డిఓ శ్రీనివాస్ ను ములుగు ఖమ్మం అడ





షనల్ డీర్డీఓ బాలస్వామి, నూరుద్దీన్లను సన్మానించడం జరిగినది.

# మహాశివరాత్రి జాతర పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



మధిర :సూర్య (మేజర్ న్యూస్)

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవాలయం వద్ద జరగనున్న జాతర ఏర్పాట్లను శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల నాయకులు పరిశీలించారు. తెలంగాణ, ఆంధ్ర ప్రాంతల నుండి అశేష సంఖ్యలో ప్రజలు మృత్యుంజయ స్వామివారిని దర్శించుకోవటానికి వస్తారని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మడుపల్లి నుండి శివాలయం వరకు వైరా నదిలో జరుగుతున్న రహదారి పనులను పర్యవేక్షించి తగు సూచనలు చేశారు... మరియు జాతర లో ఏర్పాటు చేసే షాపుల స్థల పరిశీలనచేశారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కమిటీ వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు కోరంపల్లి చంటి ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు, నిడమనూరి వంశీకృష్ణ, పారుపల్లి విజయ్ కుమార్, మువ్వా వెంకయ్య బాబు, పులిబండ్ల చిట్టిబాబు, బొల్లెద్దు రాజేంద్ర, తలుపుల వెంకటేశ్వర్లు, ఆదిమూలం శ్రీనివాసరావు, మాగం ప్రసాద్, సిద్ధంశెట్టి సందీప్, కోటా డేవిడ్, పగిడిపల్లి డేవిడ్, తోట సాయి తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములకు పట్టాలివ్వండి

సూర్య (మేజర్ న్యూస్)



ధరణి సంస్కరణలు పేదలకు ఉపయోగపడాలి సి.పి.ఐజిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఖమ్మం 2 మార్చి దశాబ్దాల తరబడి పేదలు సాగు చేసుకుంటున్న అసైన్డ్, బంజర భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ధరణి పథకానికి చేపట్టే సంస్కరణలు పేద, మధ్యతరగతి రైతాంగానికి సానుకూలంగా ఉండాలని ధరణి రికార్డులకెక్కని లక్షలాది ఎకరాల భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శనివారం సి.పి.ఐ ప్రజా సంఘాల సంయుక్త సమావేశం తాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానికి సి.పి.ఐ కార్యాలయం లో జరిగింది. సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ పాలనా కాలంలో లక్షలాది మంది పేదలకు అసైన్డ్ భూములను పంపిణి చేశారని వాటిలో చాల వరకు అన్యాక్రాంతమయ్యా అన్నారు. కొందరు పారిశ్రామిక వేత్తలు, సంపన్నవర్గాలు అసైన్డ్ మెంట్ భూములు అక్రమించారని వాటిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని సి.పి.ఐ డిమాండ్ చేస్తుందన్నారు. దశాబ్దాల తరబడి సాగు చేసుకుంటున్న పేద రైతులకు గత తెలంగాణ ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలివ్వలేదని, భూములు సాగు చేసుకుంటున్నప్పటికీ రైతు బంధుకాని, రైతు బీమా కాని పొందడం లేదని ప్రసాద్ తెలిపారు. ఒక్క ఖమ్మం జిల్లాలోనే అసైన్డ్, బంజర భూములు సాగు చేసుకునే రైతులు వేల సంఖ్యలో ఉన్నారని వారందరికీ లబ్ది జరిగే విధంగా చర్యలు తీసుకుంటూ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ అయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. పదేళ్ళ బి.ఆర్.ఎస్. పాలనలో అసంఘటిత వర్గ కార్మికులు సరైన వేతనాలు లేక అరకొర వేతనం కూడా సరైన సమయానికి రాక ఇబ్బందుల పడ్డారని అసంఘటిత రంగకార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని శ్రమకు తగిన వేతనం పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు వేతనాలందక అప్పుల పాలయ్యారని సత్వరం క్రమం తప్పకుండా వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవనిర్మాణ కార్మికులు, హమాలీలు, గుమస్తాలు, ఆటో కార్మికులు తదితరుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలని ప్రసాద్ కోరారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాల బాధ్యులు నిరంతరం సమస్యల పరిష్కారానికి స్థానిక పోరాటాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రసాద్ సూచించారు. ఈ సమావేశంలో సి.పి.ఐ నగర కార్యదర్శి ఎస్.కె.జానిమియా, సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులు శింగు నర్సింహారావు. మేకల శ్రీనివాసరావు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## ఐజెయు నేత రాంనారాయణను పరామర్శించిన బేబీ మూన్ కరస్పాండెంట్ కేసా వీరన్న



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): ఇటీవల బైపాస్ సర్జరి చేయించుకోని కోలుకుంటున్న టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనానారా యణను బేబీ మూన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కేసా వీరన్న పరామర్శించారు. శనివారం సాయం త్రం ఖమ్మం నగరంలో రాపర్తినగర్ జర్నలిస్ట్ కాలనీలోగల రాంనా రాయణ నివాసానికి విచ్చేసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో కృషిని కొనసాగించాలని ఆకాంక్షించారు.

## వచ్చే సోమవారం ప్రజావాణి రద్దు: జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



ఖమ్మం, మార్చి 2:సూర్య మేజర్ న్యూస్ ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టుచు న్నందున, రెవిన్యూ అధికారులు ఈ కార్యక్రమంలో నిమగ్న మవుటచే వచ్చే సోమ వారం అనగా మార్చి 4న సత్తుపల్లి పట్టణంలో చేపట్టనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచే స్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఖమ్మం కలెక్టరేట్ లోనూ ఉండదని, ప్రజలు గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అరుదైన వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

### -ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసీజెస్ అధ్యక్షులు ప్రొఫెసర్ ముత్యాల రామయ్య



ఖమ్మం, (సూర్య బ్యూరో): అరుదైన వ్యాధులపై అవగాహన కలిగివుండాలని ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డీసీజేస్ అధ్యక్షులు, సిఇఓ ప్రొ. ముత్యాల రామయ్య అన్నారు. నేడు (ఆదివారం) స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ (ఐఎంఏ) లో అరుదైన వ్యాధులపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సు ఉ. 9.30 గంటల నుండి మ. 1.30 గంటల వరకు జరుగుతుందని ఆయన అన్నారు. ఇట్టి సదస్సును రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, వైద్యాధికారులు, నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సదస్సులో పాల్గొని, నిపుణులతో అరుదైన వ్యాధులపై ఆలోచనలు పంచుకోవడానికి, వనరులు, సహాయక సేవల గురించి తెలుసుకోవడానికి మంచి అవకాశం లభిస్తుందని, ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రొ. ముత్యాల రామయ్య అన్నారు.

## టాస్కోర్స్ అధికారులు దాడులు

### -బివిఆర్ స్టోన్ కర్షర్ వద్ద అక్రమంగా నిల్వఉంచిన పేలుడు పదార్థాలు



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:- ముదిగొండ మండలం పండ్రేగుపల్లి బివిఆర్ స్టోన్ కర్షర్ వద్ద అక్రమంగా నిల్వఉంచిన పేలుడు పదార్థాలు పట్టుకున్న టాస్కోర్స్ అధికారులు రూ.4లక్షల 36 వేల విలువైన పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా నిల్వ ఉంచిన పేలుడు పదార్థాలు ముదిగొండ పోలీసులకు అప్పగించిన టాస్క్ ఫోర్స్ అధికారులు, టాస్క్ ఫోర్స్ ఏసిపి శివరామయ్య ఆదేశాలతో సీఐ తిరుపతి,ముదిగొండ ఎస్సై నరేష్,టాస్క్ ఫోర్స్, పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించారు.క్వారీలో అనుమతి లేకుండా అక్రమంగా పేలుళ్లు జరిపేందుకు పేలుడు పదార్థాలను నిల్వ ఉంచిన బివిఆర్ స్టోన్ కర్షర్ యజమానిపై కేసు నమోదు చేయన్నున పోలీసులు తెలిపారు.సీఐ తిరుపతి, ముదిగొండ ఎస్సై నరేష్, టాస్క్ ఫోర్స్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నూతన జంటలను ఆశీర్వదించిన పొంగులేటి ప్రసాద్

### - ఖమ్మం రూరల్ మండలంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శనివారం ఖమ్మం రూరల్ మండలంలో ముమ్మరంగా పర్యటించారు. పలు శుభకార్యాలకు హాజరయ్యారు. సత్యనారాయణపురంలో మామిడి శ్రీను కుమారుడు నాగరాజు– జ్యోత్స్న నవ దంపతులను ఆశీర్వదించారు. ఇంకా తల్లంపాడు, ఆరెంపుల, చింతపల్లి కొండాపురం, వాల్యాతండాల్లో నూతన జంటలను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలని దీవించారు. సత్యనారాయణపురంలో కనకంటి లచ్చిరెడ్డి, ఆరెంపులలో బండి జగదీష్ నివాసాలకు వెళ్లి తేనీటి విందు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, అరేంపుల మాజీ సర్పంచ్ పద్మ రవికుమార్ మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, గరికపాటి వెంకట్రావు రామ్మూర్తి నాయక్, తమ్మినేని నవీన్, కే వీ.చారి, దండ్యాల బాబు, ఏనుగు వెంకట రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, నాగండ్ల శ్రీనివాసరావు, భుజంగ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, ముత్యం చిన్న కృష్ణారావు, తోట వీర భద్రం, అంబటి సుబ్బారావు, ధరావత్ బాబు, మద్ది కిషోర్ రెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కర్లపూడి భద్రకాళి కాంగ్రెస్ నాయకులు పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

## సీతక్క ఆదేశాలతో ఇందిరా డైయిరీ పై అధికారుల సమావేశం

### -కార్యచరణను తెలుసుకున్న ములుగు జిల్లా అధికారులు



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ కుమార్, అడిషనల్ డీఆర్డివో బాలస్వామి, డీపీఎంలు వేణుగోపాల్, సతీష్ లు శనివారం బోనకల్ ఐకేపీ కార్యాలయాన్ని సందర్శించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క డ్రీమ్ ప్రాజెక్ట్ ఇందిరా డైయిరీ రూపకల్పన గురించి ఖమ్మం జిల్లా ఐకేపీ అధికారులతో సమావేశమయ్యారు.

తమ జిల్లాలో మినీ ఇందిరా డైయిరీ నిర్వహించుకునే కార్యక్రమంలో భాగంగా ఇక్కడ జరుగుతున్న పనులు, పథక లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ డీఆర్డివో నూరుద్దీన్, డీపీఎం లక్షణారావు, ఏపీఎం పద్మలతలు పథకం గురించి వివరించారు. మదిర నియోజకవర్గం బోనకల్ లో ప్రారంబించనున్న ఇందిరా డైయిరీలో 20వేల మంది మహిళలను వాటాదారులుగా చేర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఒక్కొక్కరు రూ.2వేలు డిపాజిట్ చేసి వాటాదారులుగా చేరితే ప్రభుత్వం నుంచి వచ్చే వాటాధనంతో డైయిరీ కొనసాగుతుందన్నారు.పాడి పరిశ్రమతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాది, దాణా మిక్సింగ్, గడ్డి కటింగ్ యంత్రాలు, ప్రత్యేక రుణాలు ఇచ్చే అంశాల గురించి సమగ్రంగా వివరించారు. బోనకల్ లో 9.24 ఎకరాల భూమి కేటాయింపుతో పాటు చేపట్టాల్సిన పనుల గురించి వారికి వివరించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయల అభివృద్ధి

### -ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు



వైరాసూర్యమేజర్ న్యూస్:: వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మహాశివరాత్రి జాతర పోస్టర్ను విడుదల చేసి ఉత్సవ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు శ్రీరామలింగేశ్వర దేవాలయ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు కోట్ల 20లక్షల రూపాయలను మంజూరు చేసిందని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు మహాశివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని కోరారు జాతర ఉత్సవాలలో అధికారులు అలసత్వం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర మంత్రులు సైతం హాజరవుతారని తెలిపారు అనంతరం పినపాక స్నానాల లక్ష్మీపురం నారపునేనిపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయ ంగా పనిచేస్తున్నారని అన్నారు ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీ పథకాలను నిరంతరాయంగా అమలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట నర్సిరెడ్డి బొర్రా రాజశేఖర్, జడ్పిటిసి నంబూరు కనకదుర్గ, ఎంపీపీ పావని, దొడ్డ పుల్లయ్య, ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి,పాలేటి నరసింహారావు, పమ్మి అశోక్, మచ్చ బుజ్జి, శ్రీరామ నేను తిరుపతిరావు,మల్లు రామకృష్ణ చింత నిప్పు మాధవరావు,చింతనిప్పు శ్రీను, పిన్నపాక మాజీ సర్పంచ్ పుల్లవ రాజు, కట్ల రంగారావు,పట్టపల్లి శ్రీను,కట్ల సంతోష్, దార్న రాజశేఖర్,స్థానిక ప్రజా ప్రతినిధులు మండల అధికారులు పార్టీ నాయకులు దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.